

నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 6 ఫిబ్రవరి 2026

పేజీలు 12



# కుర్చీ వదలను.. నేను వెళ్ళను..

- ఎస్వీ వేదిక్ రిజిస్టర్ ను తొలగిస్తూ విసి ఉత్తర్వులు జారీ
- ఆదేశాలను బేకాతర్ చేస్తూ భీష్మించుకొని కూర్చున్న రిజిస్టర్ భాస్కరుడు
- నూతన రిజిస్టర్ గా ప్రొఫెసర్ తారకరామకుమార శర్మ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ వేదిక్ యూనివర్సిటీ వివాదాలకు అడ్డాగా మారింది. ఎంతో పవిత్రమైన వేద విద్యకు నిలయంగా మారిని వర్సిటీలో రాజక్రీడలు రాజ్యమేలుతున్నాయి. ఇటీవల వీసీని నిబంధనలకు విరుద్ధంగా తొలగిస్తూ టీటీడీ బోర్డు నిర్ణయిం తీసుకుని ప్రభుత్వానికి నివేధించిందని వార్తలు హల్ చల్ చేశాయి. కానీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోగా, గవర్నర్ నుంచి సైతం ఎటువంటి నిర్ణయం వెలువడలేదు. దీంతో ప్రస్తుతం రాణి సదాశివమూర్తి విసిగా కొనసాగుతున్నారు. ఆయన నియామకంపైనా, తొలగిస్తూ బోర్డు నిర్ణయం తీసుకోవడంపై వీసీ హైకోర్టును సంప్రదించారు.

## గందరగోళానికి తెర తీసిన రిజిస్టర్..

దేశ, విదేశాల నుంచి వేద విద్యకోసం వర్సిటీకి విచ్చేస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తూ ఎంతో మందికి ఉపాధి ఉద్యోగావకాశాలను కల్పిస్తున్న వేదిక్ వర్సిటీలో ఏడాదిగా ముసలం చుట్టుకుంది. ఇందుకు ప్రధాన కారణం ప్రస్తుత రిజిస్ట్రార్గా ఉన్న వ్యక్తి అంటూ వర్సిటీలో పెద్ద ఎత్తున అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు వాపోతున్నారు. ప్రశాంతంగా ఉన్న వర్సిటీని ఆయన ఒంటెద్దు పోకడలతో, రాజకీయ పలుకబడితో ఇటు అధ్యాపకులపైనా, అటు వీసీ స్థాయి అధికారులపై ఉన్నతాధికారులకు ప్రభుత్వానికి కుట్ర పూరితంగా మిగతా 2లో..

# కాణిపాకం పిహెచ్‌సిలో స్టాఫ్‌నర్సుల పెత్తనం..!

**ఐరాల, మేజర్‌న్యూస్** చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పర్య వేక్షణ లోపం అవలభించడం కారణంగా ఐరాల మండలం పరిధిలోఉన్న కాణిపాకం ప్రాధమి ఆరోగ్య కేంద్రం విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సు లు దే పెత్తనం చాలయిస్తున్నట్లు తెలిసింది. గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలు,అలాగే కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి సందర్శనార్థం సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు సౌకర్యార్థం ఉచిత వైద్య సేవలు అందించాలని ఒక దృడకల్పంతో లక్షలు రూపాయలు ఖర్చు పెట్టి కాణిపాకం ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. ఈ ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల నుంచి సుమారు100 నుంచి 150 మంది వివిధ రకరాల వ్యాధి గ్రహిస్తులు తరలి వైద్యం కోసం వస్తుంటారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఉచిత వైద్య సేవలు అందించాలని వేలాది రూపాయలు నెలసరి వేతనాలు ఇచ్చి వైద్య సిబ్బందిని నియమించింది. కాణిపాకం ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో మిగతా 5లో..

మాఆస్పత్రి.. మాఇష్టం..
స్టాఫ్ నర్సుల ధీమా
వైద్య అధికార్లు అవతారమెత్తిన స్టాఫ్ నర్సులు
రోగులపై స్టాఫ్ నర్సులు అసభ్యకరంగా ప్రవర్తన
విధులకు సమయ పాలన పాటించని స్టాఫ్ నర్సులు
విధినిర్వహణలో సెల్‌ఫోన్లో స్టాఫ్ నర్సుల కాలక్షేపం








8లో

# కాణిపాకంలో వైభవంగా సంకటహర గణపతి వ్రతం

# కొత్త చట్టం వల్ల ఉపాధి కూలీలకు నష్టం

### ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో వైయస్ షర్మిల

**పుంగనూరు మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి దేశవ్యాప్తం గా పునరుద్ధరణ చేయాలని కేంద్రం తెచ్చిన కొత్త చట్టం వల్ల కూలీలకు నష్టం వాటిలే ప్రమాదం ఉందని ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల పుంగనూరులో ఏర్పాటుచేసిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర లో గురు వారం తెలిపారు. మిగతా 2లో..





### అవిలాల చెరువును పర్యాటక ప్రాంతంగా

# తీర్చిదిద్దుతాం

4లో..

తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా అవిలాల చెరువును తిరుపతి ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

## కుర్చీ వదలను...నేను వెళ్లను

మొదటిపేజీ తరువాయి

తప్పుడు సమాచారం అందించడంతో వివాదం నెల కొన్నట్లు సమాచారం. వర్సిటీలో పలు అభివృద్ధి పను లకు సంబంధించిన ఫైల్స్ సైతం తన టేబుల్ పైన ఉంచుకునే కాలక్షేపం చేస్తున్నట్లు సమాచారం. దీంతో వర్సిటీ అభివృద్ధిని అడ్డుతగులుతున్న రిజిస్ట్రార్ ను తొలగిస్తూ వీసీ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

**నేను వెళ్లనంటే వెళ్లను..**

వేదిక్ వర్సిటీ రిజిస్ట్రార్గా కొనసాగుతున్న భాస్కరుడును వీసీ తొలగించిన నేపథ్యంలో ఆయన సీటు నుంచి కదలంటూ భీష్మించుక కూర్చొన్నాడు. రిజిస్ట్రార్ ఆయనను తొలగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను సైతం ఆయన బేఖాతర్ చేస్తూ నేను వెళ్లనంటే వెళ్లనంటూ గురువారం యథావిధిగా ఆయన స్థానంలో ఆశీనులయ్యారు. ఆయనను తొలగించిన నేపథ్యంలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల మదర్ డిపార్టెంట్లో గురువారం రిపోర్ట్ చేయాల్సి ఉంది. కానీ వెళ్లకుండా మొండికేసి వర్సిటీలోనే రిజిస్ట్రార్ కుర్చీలో కూర్చొని ఉండిపోయారు. ఆయన వ్యవహారశైలిపై వర్సిటీ అధికారులు, అధ్యాపకులు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.



### నూతన రిజిస్ట్రార్గా తారకరామ కుమార శర్మ

రిజిస్ట్రార్ వ్యవహారశైలితో విసిగి పోయిన వర్సిటీ అధికారులు వర్సిటీ అభివృద్ధిని ఆకాంక్షించి నూతన ఇంచార్జి రిజిస్ట్రార్ క్రిష్ణ యజుర్వేద విభాగం ప్రొఫెసర్ కే తారకరామ కుమార శర్మను నియమించారు. గురువారం ఆయన ఇంచార్జి రిజిస్ట్రార్గా బాధ్యతలు చేపట్టాల్సి ఉంది. కానీ గత రిజిస్ట్రార్ సీటును వదలక పోవడంతో బాధ్యతలు చేపట్టలేకపోయారు.

## ఆషా ఆధ్వర్యంలో దళిత వాడలో వాలీబాల్ కిట్ వితరణ



**రేణిగుంట, మేజర్ న్యూస్:** యువత క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఉల్లాసం ఉండటం ఎంతో అవసరం అని రేణిగుంట రూరల్ సీఐ మంజునాథరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని గాజుల మండ్యం హరిజనవాడలో ఆషా ఆధ్వ ర్యంలో చేపట్టిన వాలీబాల్ కిట్ వితరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మై భారత్ చిత్తూరు నెహ్రూ యువ కేంద్రం వారి సహకారంతో ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రధానంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువకులు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని, బంగారు భవిష్యత్తు ఉన్న యువత రాష్ డ్రైవింగ్ వల్ల అర్ధాంతరంగా ప్రాణాలు పోవడం బాధాకరమన్నారు. చిన్న గ్రామంలో యువకులంతా కలిసి వాలీబాల్ ఆడటం ఆనందంగా ఉందని కొనియాడారు. జూలియన్ రాజు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా యువత కోసం అనేక విధాలుగా ఆషా సంస్థ ద్వారా తమ వంతు సహాయం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువత పాల్గొన్నారు.

## పల్లె పరిశుభ్రత మనందరి బాధ్యత

**పెనుమూరు, మేజర్ న్యూస్:** పల్లె పరిశుభ్రత మనందరి బాధ్యతగా వహించి ప్రతి గ్రామాన్ని పరిశుభ్రతగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మండల అభివృద్ధి అధికారి నీలకంటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం పెనుమూరు మండలంలో ని 16 గ్రామపంచాయతీ చెత్త సేకరణకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని అన్నారు. ప్రధాని మోది ప్రవేశపెట్టిన గొప్ప పథకం స్వచ్ఛభారత్ అన్నారు. మోది స్ఫూర్తితో రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్నారని అన్నారు. కావున ప్రతి సచివాలయ పరిధిలోని పారిశుద్ధ కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఢిల్లీ బాబు, సచివాలయ పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### శ్రీకాళహస్తి మండలం ఎంపేడులో వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ఎంపేడు గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో 150 మంది వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ బొజ్జల సుధీర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త చట్టం వల్ల ఉపాధి కూలీలకు నష్టం

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి గుర్చి నేను మీకు చెప్పాల్సిన అవసరం లేదు ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎన్నో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టారు రైతులకు రుణమాఫీ అయితే ఏమి ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ ,108 పథకాలు లాంటివి . అప్పట్లో అనంతపురం జిల్లాలోని బండ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకం ఉపాధి హామీ పథకం అన్నారు. ఉపాధి హామీ పథకం కోసం కేంద్రం విధులు మంజూరు చేస్తున్నదని అయితే ఇప్పుడు రాష్ట్రం 40% కేంద్రం 60 శాతం మంజూరు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఒప్పుకున్నారని, గ్రామ సభల్లో గ్రామస్తులు నిర్ణయించుకుని గతంలో ఎక్కడ ఏ పని చేయాలని ఉపాధి కూలీల ద్వారా చేసేవారని అయితే బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త చట్టం ద్వారా బిజెపి వారు ఎక్కడ పని చేయమంటే అక్కడ అంటే ఉదాహరణకు చుట్టుపక్కల ఏదైనా ఒక ప్రాజెక్టు గానీ ఒక రోడ్డు గానీ వచ్చిందంటే అక్కడ ఆ కాంట్రాక్టర్ దగ్గర లేబర్లుగా పనిచేసే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘువీరారెడ్డి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

### ఫిబ్రవరి 10 నుండి ఆగస్తీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నెక్కుంది పంచాయతీ సమీపంలో గల అగస్తీశ్వర స్వామి వారి ఆలయం నందు ఫిబ్రవరి 10వ తేదీ నుండి 19వ తేదీ వరకు మాఘమాస బ్రహ్మోత్సవాలు జరుగుతాయని గురువారం ఆలయ అర్చకులు మంజునాథ్ తెలిపారు.



## శ్రీకాళహస్తిలో పనబాక లక్ష్మి పర్యటన

**శ్రీకాళహస్తి,మేజర్న్యూస్:** తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమెకు తెలుగుదేశం పార్టీ నాయకులు సోదరంగా ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నివాసంలో ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడం, భవిష్యత్ కార్యాచరణపై నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. కార్యకర్తలందరు సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల, క్లస్టర్ బాధ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ





కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గడిపూడి విజయకుమార్, తొట్టంబేడు అధ్యక్షుడు రావెళ్ల మునిరాజ నాయుడు, రూరల్ అధ్యక్షుడు అక్షింతల కృష్ణ యాదవ్, ఏర్పేడు మండలం పార్టీ అధ్యక్షులు పి నాగరాజు నాయుడు. క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్చార్జీలు. అనుబంధ విభాగాల ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్లు ఖరారు

### 34 శాతం రిజర్వేషన్లు రక్షణ చట్టం ప్రభుత్వం కృషి అభినందనీయం : ఆనంద్ గౌడ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు పెద్దపెట్టేవేస్తూ 34 శాతం రిజర్వేషన్లు, రక్షణ చట్టం అమలుకు ప్రభుత్వం కృషి అభినందనీయమని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ అన్నారు. స్థానిక సంస్థలలో బీసీల కోటా ఖరారుకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితను ఆదేశించారు. ఈ మేరకు గురువారం బీసీల అభివృద్ధికి చట్టాలు ఉపయోగపడేందుకు కృషి చేస్తున్న మంత్రి సవితను అమరావతిలో రాగల ఆనంద గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం బీసీ సంక్షేమ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించి కులగణన చేపట్టాల్సిన ఆవశ్యకతపై చర్చించడం జరిగిందన్నారు. ఎన్నికల హామీ బీసీల రక్షణ చట్టం పై అధికారులతో చర్చించి వెనుకబడిన వర్గాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతిస్తుందని తెలిపారు. బీసీల సంక్షేమానికి కురిచేస్తున్న మంత్రి సవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## ఏంపేడులో వాటర్ ప్లాంట్ ప్రారంభం

### - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ఎంపేడు గ్రామం పీహెచ్సీ హాస్పిటల్ లో ఇండోస్ కాఫీ వర్క్స్ కంపెని వారిచే రక్షిత మంచినీటి ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీహెచ్సీ హాస్పిటల్ ను మరింత అభివృద్ధి చేస్తాను అని తెలియజేశారు. హాస్పటల్ కు కావలసిన పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. శ్రీకాళహస్తి జడ్పిటిసి వెంకట సుబ్బారెడ్డి హాస్పిటల్ కు రెండు లక్షల విలువ చేసే పరికరాలు అందించడానికి ముందుకు వచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి జడ్పిటిసి వెంకట సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణయాదవ్, తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి,యునిట్ ఇంచార్జ రమేష్ నాయుడు, పీహెచ్సీ హాస్పటల్ సిబ్బంది . ఇండోస్ కాఫీ వర్క్స్ ప్రతినిధులు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సంకటహార చతుర్థి హోమం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో సంకటహార చతుర్థి సందర్భంగా గురువారం దేవస్థానం ప్రాంగణంలో శ్రీ అంజంజి గణపతి ఆలయం వద్ద సంకటహార చతుర్థి హోమాన్ని దేవస్థానం ముఖ్య అర్చక ఎస్‌ఎంకె శ్రీను గురుకుల్, దేవస్థానం పౌరోహితుడు అర్ధగిరి ఆధ్వర్యంలో సంకటహార చతుర్థి హోమాన్ని శాస్త్రోతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## మైలేరు పండుగలో ఎద్దు ఢీకొని వ్యక్తి మృతి



**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** పలమనేరు మండలం, కొలమాసనపల్లి గ్రామంలో గురువారం జరిగిన మైలేరు పండుగలో బైరెడ్డిపల్లి మండలం చిన్నచల్లారిగుంట గ్రామానికి చెందిన వెంకటప్ప కుమారుడు ఎం నాగరాజ్ (50) ఎద్దుఢీకొని తలకు బలమైన గాయం కావడంతో హటాహుటిన అంబులెన్సు లో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించాగా వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు ఇతనికి భార్య ధనమ్మ,ఒక కుమారుడు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.ఇటువంటి సంఘటనలు అనేకముగా జరుగుతూనే ఉన్నాయి గత వారంలో లక్కనపల్లి లో జరిగిన మైలేరు పండుగలో అనేకమందికి గాయాలైన విషయం విధితమే ప్రమాదకరమైన మైలేరు పండుగలకు అనుమతులు ఇవ్వడం వలన అనేక కుటుంబాలు వీదిన పడుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మైలేరు పండుగ పై నిషేధమున్న,నాయకుల ప్రోత్బలంతో ఈ పండుగలను జరుపుతున్నట్లు తెలుస్తోంది పండుగను నిషేధించి ప్రజల ప్రాణాలు కాపాడాలని పలువురు తెలియజేస్తున్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయానిధి (సిఎంఆర్‌ఎఫ్) 20వ విడత 66 చెక్కులను లబ్ధిదా రులకు ఎంఎల్‌ఏ డాక్టర్ సునీల్‌కుమార్ పంపిణీ చేశారు. గురువారం ఉదయం క్యాంపు కార్యాలయం నందు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకుని సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న66 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 36 లక్షల 43 వేల 323 రూపాయుల- 66 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఎంఎల్‌ఏకి ధన్యవాదాలు తెలిపారు.

## కొత్తూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దుగ రాజపట్నం పంచాయతీలో కొత్తూరు గ్రామంలో కొత్తూరు గ్రామంలో గురువారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి. రావు. ఫౌండేషన్. 18వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఈ ఉచిత వైద్య శిబిరంలో చెవి పరీక్షలు, షుగర్ ,బీపీ, పరీక్షలు , జనరల్ మెడిసిన్ గ్రామస్తులకు నిర్వహించారు.రీచా సంస్థ పారామెడికల్ అధికారి కె. లత పర్యవేక్షణలో చెవి పరీక్షలను చేసి, అదేవిధంగా బీపీ షుగర్ పరీక్షలు కూడా చేసి వారికి ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించి చెవిలో ఉన్న సమస్యల గురించి వివరించి చెవిలో రంధ్రాలు ఉన్నవారిని నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం కోసం తరలించారు. కొత్తూరు గ్రామానికి చెందిన 50 మంది మహిళలు పురుషులు, 25 మంది చిన్నారులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు. లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన వైకాప నాయకులు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నెలబల్లి రెట్టపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉపసర్పంచ్ అన్నంరెడ్డి రమేష్‌రెడ్డి పలువురు పార్టీ కార్యకర్తలకు ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. గురువారం గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు చోటు చేసుకున్నాయి. పార్టీలోకి వస్తున్న వారికి తగిన గుర్తింపు ఉంటుందని అలా అని పార్టీ కస్టంచి పనిచేస్తున్న వారిని నిర్లక్ష్యం చేసేది లేదని వారితో సమన్వయం చేసుకుని ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, తానంకి నానాజి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, లైవ్‌స్టాక్ డైరెక్టర్ లీలావతి, కీరవాణి, శైలజ, మూగ శంకరయ్య, యశ్వంత్, సిఎ రామచంద్రరావు, పెనుబోలు జానకిరామిరెడ్డి, ఆబాక రమణారెడ్డి, సూర్యనారాయణ, ఎం నందకుమార్, బిసి సెల్ అధ్యక్షులు కుమార్‌యాదవ్, తమ్మినపట్నం రామాలయం ఛైర్మెన్ సతీష్‌యాదవ్, మునిశేఖర్, ప్రవీణ్‌రెడ్డి, పట్టాభిరెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలకు అదనపు గదులకు శంఖుస్థాపన



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నెలబల్లి రెట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీ ఫుడ్ టాస్క్ ఫోర్స్ (పెన్వర్ ప్రొడక్ట్స్) లిమిటెడ్ పరిశ్రమ సహాయంతో నిర్మిస్తున్న పాఠశాల అదనపు గదులకు ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ శంఖుస్థాపన చేశారు. గురువారం మద్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులుతోపాటు పెంచలకోన ఆలయ మాజీ చైర్మన్ తానంకి నానాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరిచేందుకు పెన్వర్ ప్రోడక్ట్ లిమిటెడ్ కంపెనీ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి మార్కులు వస్తున్నాయని, పిల్లలందరూ చక్కగా చదువుకుని మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కంపెనీ డైరెక్టర్లను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ రమేష్‌రెడ్డి పలువురు వార్డు సభ్యులు గ్రామస్తులతో కలసి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎంఎల్‌ఏ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గోపీనాథ్, ఎంఇఓ రవూఫ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సుమన్, ట్రాన్స్‌కో ఎఇ శేషగిరి, దల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, పెన్వర్ కంపెనీ డైరెక్టర్లు పిలిప్స్ థామస్, గంట మధు కృష్ణ, కార్యదర్శి నెల్లటూరు చిరంజీవి, తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పట్టాభిరామిరెడ్డి, సీఏ రామచంద్రరావు, ఆబాక వెంకటరమణారెడ్డి, లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండాల లీలావతి, జానకిరామిరెడ్డి, యశ్వంత్, పగడాల శ్రీనివాసులరెడ్డి, నందకుమార్, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మెన్ శ్రీనివాసులు, బైరప్ప, కిరణ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి, సిఐ కిషోర్ బాబు,మన్నె సూర్యనారాయణ, మునిశేఖర్, కీరవాణి, సతీష్‌యాదవ్, మేకల కుమార్, త్రివిక్రమ్, కోటి,ఎం.ఇ.ఓ రావూఫ్, హెచ్‌ఎం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అరాచకంతో వెళ్ళాలి అనుకుంటే అడ్డుకుంటాం



**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాలతో కూడిన పరిపాలన నడుస్తుంటే ఓర్వలేక అడ్డుకుంటు న్నారని అరాచకాలు, కుల విబేధాలు సృష్టించేలా వైసీపీ కుట్రలు చేస్తుందని జగన్ మోహనరెడ్డి అరాచకంతో ముందుకు వెళ్ళాలి అనుకుంటే ఖచ్చితంగా అడ్డుకుని తీరుతామని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన పార్టీ ఉపాధ్య క్షులు తీగల చంద్రశేఖర్ రావ్ తెలిపారు. జనసేనపార్టీ స్థానిక కార్యాలయంలో గురువారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ అనే వ్యక్తి వీకెండ్ పొలిటీషియన్ అని, రాష్ట్ర ప్రజల గురించి వారి అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచించే బాధ్యత లేదని ఈ రోజో రేపో బెంగుళూరు వెళ్లిపోతాడన్నారు. జగన్‌కి నిజంగా బాధ్యత ఉంటే అసెంబ్లీ సమావేశాలకు వెళ్ళి తిరుపతి లడ్డు గురించి చర్చించాలన్నారు. ఫ్లెక్సీ వేస్తే గోల చేస్తున్న జగ న్ వైసీపీ సిద్ధం సభల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పోలిన బొమ్మలు పెట్టి ఆ బ్యాచ్‌తో కొట్టిస్తూ రాక్షస ఆనందం పొందిన జగన్‌కు సంస్కారం విలువలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.

## ద్రవిడలో ద్రవిడ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం

**కుప్పం, మేజర్ న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయంలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ద్రవిడ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభిం చారు. ఈ టోర్నమెంట్ను ప్రారంభించడా నికి విచ్చేసినటు వంటి ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య దొర స్వామి మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రొఫెసర్, పూర్వ విద్యార్థులు కలిసి ఈ కల్చర్ క్లబ్ తరపున బ్యాడ్మింటన్ టోర్నమెంట్ జరపడం అనేది ఒక శు భ సూచకమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రిజిస్టర్ ప్రొఫెసర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా ఇలాంటి ఆటలలో పాల్గొని శారీరకంగా మానసికంగా దృఢత్వాన్ని పెంచుకోవాలన్నారు. లైన్స్ క్లబ్ కుప్పం అడ్వైసర్ మహేష్ మాట్లాడుతూ ఈ దేశంలో సుమారు రూ.145 కోట్ల జనాభా ఉన్నప్పటికీ మొన్న జరిగినటువంటి ఒలింపిక్స్ లో కేవలం 6 మెడల్స్ మాత్రమే వచ్చాయని దానికి కారణం పిల్లల్లో క్రీడా స్ఫూర్తి తక్కువవడమే అని పిల్లలను ఉద్దేశించి తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య పలని అదేవిధంగా డివి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ సభ్యులు డా. వరదరాజులు, సంపంగి డా. రవి, డా. పౌలు రాజు, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపంజాణి స్టేషన్ కు డ్రోన్ వితరణ



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలం కొలతూరు పంచాయతీ గుండ్లపల్లి కి చెందిన సునీల్ రెడ్డి నేరాలు అరికట్టడానికి పోలీసులకు తన వంతు సహకారంగా డ్రోన్ కెమెరాను అందించారు. గురువారం డిఎస్పి ప్రభాకర్ చేతులు మీదుగా డ్రోన్ కెమెరా పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ కు వితరణ చేశారు.

## రోడ్డు కోసం మాపై దౌర్జన్యం



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలోని వనం తోపు ప్రాంతంలో ఉన్న 40 మీటర్లు పొడవు కలిగిన రోడ్డు నిర్మాణం కోసం మరో స్థలం యజమాని రోడ్డు వేయాలని మాకు సంబంధించిన స్థలంలో దేర్జన్యంగా మేము ఏర్పాటు చేసుకున్న గోడను కూల్చి వేశారు. ఈ స్థలం మాది మాకు రోడ్డు అవసరం లేదని స్థలం యజమానులు స్పష్టం చేశారు. అసలు ఈ రోడ్డు ఎవరి కోసం వేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఈ స్థలం వాదం కోర్టులో ఉందని అదేవి ధంగా మా ప్రక్కన ఉన్న స్థలం యజమానిపై కూడ కేసు పెట్టడం జరిగిందని వారు తెలియజేశారు. సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఎన్నో చోట్లా రోడ్లు, డ్రైనేజి కాలవలు లేక ఇబ్బంది పడుతున్నారని అలాంటి ప్రాంతాల్లో రోడ్లు వేయాలిని రోడ్డు మాకొద్దు అన్న చోట రోడ్డు వేయాలనడం విడ్డూరంగా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి సంబందించిన కౌన్సిలర్లు అభివృద్ధిలో భాగంగా వేస్తున్నామం టున్నారు. మరో వైపు ఆ స్థలం మాది అని నివాస దారులు వ్యతిరేకం వ్యక్తం చేస్తున్నారు. దీంతో మున్సిపల్ కమీషనర్ చొరవ తీసుకుని స్థలం మున్సిపాలిటికి సంబందించినది అనడంతో వారిలో గందరగోళం నెలకొంది. ఈ రోడ్డు రియల్ వ్యాపారులకు అనుకూలం కోసం మాపై దేర్జన్యం చేస్తూ మమ్మలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి మదతుగా హోమన్ రైట్స్ , వి. సి. కే పార్టీ , ఎ, ఎస్.పియస్' నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలి

### – ఎస్ టి యు నాయకుల డిమాండ్




**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎస్ టి యు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం దేశ రాజధాని ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద ఏఐఎస్టిఎఫ్, ఏఐ జే ఏ సి టి ఓ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్టీయూ చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ ఇలియాస్, రాష్ట్ర సీనియర్ నాయకులు గంటా మోహన్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి లోకి ప్రవేశించి దాదాపు 25 సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన వారు కూడా ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ రాయాలని ఒత్తిడి చేయడం సమంజసం కాదని వెంటనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు లో విద్యా హక్కు చట్టాన్ని సవరించి ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపుకు చట్ట సవరణ చేపట్టాలని, సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, జాతీయ నూతన విద్యా విధానాన్ని అనుసరించి తప్పనిసరిగా మాతృ భాషలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో తెలుగు మాధ్యమం ప్రవేశపెట్టాలని, పాఠశాలల క్రమబద్ధీకరణ పేరుతో ఉపాధ్యాయ పోస్టుల్ని సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించడం మానుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు జానకిరామ్, రఘుపతి, అశోక్ బాబు, రమేష్ మహిళా కన్వీనర్లు ఝాన్సీ, శశికళ, నాగమణి, కుమారి మరియు వివిధ ఉపాధ్యాయ సంఘాలు, జాతీయ ఉపాధ్యాయ సంఘాలు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నగరాన్ని అభివృద్ధి చేయాలంటే ఆర్థిక వనరులు సమృద్ధిగా ఉండాలి : మేయర్

**నగర అభివృద్ధే ధ్యేయంగా బడ్జెట్ రూపకల్పన**

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర ప్రజలపై భారం



పడకుండా వనరుల సాధన కోసం కృషి చేయాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధికారులకు సూచించారు. ఈనెల 10న తిరుపతి నగరపాలక సంస్థ బడ్జెట్ సమావేశం సందర్భంగా బడ్జెట్ ముసాయిదాపై నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్యతో కలసి మేయర్ అన్ని విభాగాల అధికారులతో మేయర్ డాక్టర్ శిరీష గురువారం సమావేశం నిర్వహించారు. నగర అభివృద్దే ధ్యేయంగా బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగిందని కమిషనర్ ఎన్.మౌర్య, అధికారులకు వివరించారు. మేయర్ మాట్లాడుతూ 2026-2027 సంవత్సరానికి గాను బడ్జెట్ రూపకల్పనలో చేసే సందర్భంగా మనం ఒక్క విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని, కౌన్సిల్ సమావేశందే తుది నిర్ణయం అయినా అధికారులు చేసే బడ్జెట్ రూపకల్పన కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకోవడానికి సులభతరం అవుతుందన్నారు. అందుకే ప్రీ బడ్జెట్ సమావేశానికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆమోదించిన బడ్జెట్ అంచనాలు తగ్గట్లు ఆదాయం వచ్చిందా లేదా తెలపాలని అన్నారు. ముఖ్యంగా పన్నులు ప్రధాన ఆదాయమని, వాటి వసూళ్లలో చొరవ చూపాలని తెలిపారు. అదే సమయంలో ప్రజలపై భారం లేకుండా ఆదాయం వచ్చే అవకాశలని కల్పించాలని తెలిపారు. గత సంవత్సర బడ్జెట్ లోపాలను సరిచేసుకుంటూ నూతన బడ్జెట్ రూపొందించాలని తెలిపారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో కౌన్సిల్ ఆమోదించిన ప్రాధాన్యత క్రమంలో నిధుల ఖర్చు చేశామా లేదా అన్నది సవివరంగా కౌన్సిల్ ముందుంచాలని తెలిపారు. మన నగరాన్ని అభివృద్ధి చేయాలంటే ఆర్థిక వనరులు సమృద్ధిగా ఉంటే సాధ్యం అవుతుందని తెలిపారు. ఆదాయవనరులు సమకూర్చుకునేందుకు తగిన అవకాశలు కల్పించుకునేలా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. అవకాశం ఉన్న మేరకు ప్రజలపై భారం పడకుండా వనరుల సాధన కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇతర నగరాలకులేని అవకాశం మన తిరుపతి నగరానికి ఉన్నదని, శ్రీవారి పాదాల చెంత మన నగరం ఉండడమేనన్నారు. శ్రీవారి భక్తుల రాకపోకలు , టిటిడి సంస్థలు ఉన్న నగరం కాబట్టి టిటిడి సేవలను, అవకాశాలను గరిష్ట స్థాయిలో ఉపయోగించే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరాల విస్తరణ, అభివృద్ధి పనుల కోసం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని తిరుపతికి వర్తించే విధంగా మనం కృషిచేయాలి. గరిష్ట స్థాయిలో నిధులు సమకూర్చుకోవాలని తెలిపారు. స్థూలంగా మన బడ్జెట్ ప్రతిపాదనలో ప్రజల మీద అదనపు భారం పడకుండా ఆర్థిక వనరులు పెంచుకోవడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయోజిత పథకాల నుంచి ఎక్కువ నిధులు రాబట్టుకోవడం , టిటిడి సమన్వయం, సహకారంతో నిధులు మంజూరుకు ప్రత్యేక దృష్టితో ఆలోచనలు చేయాలని సూచించారు. అంతిమంగా మన బడ్జెట్‌ను చూసి తిరుపతి నగర ప్రజలు మేము నగరపాలక సంస్థకు చెల్లిస్తున్న ప్రతి రూపాయి సద్వినియోగం అవుతుందనే భవన కలిగేలా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఉప మేయర్ ఆర్.సి.మునికృష్ణ , అదనపు కమిషనర్ శారదా దేవి, ఉప కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యామసుందర్, మునిసిపల్ ఇంజనీర్లు తులసి కుమార్, గోమతి, ఆరోగ్యాధికారి యువ అన్వేష్, డిసిపి ఖాన్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, మేనేజర్ హసిమ్, ఏసీపీలు, డిఈలు పాల్గొన్నారు.

## వైభవంగా గురుదక్షిణమూర్తి అభిషేకం



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగణం శ్రీ గురు దక్షిణామూర్తి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, హారతులు, ధూప దీప నైవేద్యంలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కరుణాకర్ గురుకుల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఏడాదిలో అభివృద్ధి చేసి చూపిస్తా

**ఎమ్మెల్యే పులివర్తి నాని**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఏడాది లోపు మండలంలో అభివృద్ధి చేసి చూపిస్తానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు గురువారం మీ గ్రామానికి మీ పులివర్తి నాని కార్యక్రమాన్ని సొరకాయల పాల్యం వెంకట్రామపురం కేకేవి.పురం గ్రామాల్లో ఘనంగానిర్వహించారు. మహిళల నుంచి వినతుల సేకరించారు ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపుతానన్నారని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి ,సింగల్ విండో అధ్యక్షుడు జనార్దన్ చౌదరి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు, ఎంపీడీవో పులిరాం సింగ్ , తాసిల్దార్ మధుసూదన్ రావు, వివిధ పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, చంద్రబాబు యాదవ్ , నరసింహారెడ్డి, జెడి.జగన్ రాయల్, ఢిల్లీనాథరెడ్డి, మధుసూదన్ రెడ్డి, కొర హరి ప్రసాద్ నాయుడు, గుర్రం దేవరాజు రెడ్డి, మహేష్ నాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్, సునీల్ యాదవ్, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ వివాహ వార్షికోత్సవం వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వివాహ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. గురువారం సాయంత్రం బివి రెడ్డి కాలనీలోని ఎమ్మెల్యే గృహంలో ఎమ్మెల్యే దంపతులను పూలమాలతో ఘనంగా సత్కరించి, కేక్‌కట్ చేశారు. పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చిత్తూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామా లీలావతి ఇతర మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమన్వయంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

**బిఎన్.కండ్రిగ, మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం సురుటు



పల్లి ఆలయంలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల విజయవంతానికి అధికారులు, ధర్మకర్తల మండల సభ్యులు సమన్వయంతో పనిచేయాలని ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ పద్మనాభరాజు కోరారు. బుధవారం సురుటుపల్లి చైర్మన్ చాంబర్లో ఆలయ కార్య నిర్వాణా అధికారిని లత పర్యవేక్షణలో మహాశివరాత్రి ఏర్పాట్లపై ట్రస్ట్ బోర్డు సభ్యులు, పలు శాఖల అధికారులతో జరిగిన సమన్వయ సమీక్ష సమావేశానికి ధర్మకర్తల మండల్ చైర్మన్ పద్మనాభ రాజు అధ్యక్ష వహించారు. అత్యవసర ప్రాథమిక వైద్య చికిత్స సాధించడానికి నర్సులు అందుబాటులో ఉండేటట్టు చూడాలని వైద్య అధికారులను కోరారు. ఈ సమీక్ష సమావేశంలో సురుటపల్లి ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు శ్రీనివాసులు నాయుడు, జయంతి ముని కుమార్ దేవి ధనశేఖర్, కవితచంద్రశేఖర్, నెల్సన్ మండేల, నాగభూషణమ్మ, హంస, పలువు సిబ్బంది పాల్గొన్నారు.

# అవిలాల చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా అవిలాల చెరువును తిరుపతి ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**క్షేత్రస్థాయి పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి వైస్ చైర్మన్ ఆర్ గోవింద రావు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో అవిలాలచెరువును అత్యద్భుతమైన పర్యాటక ప్రాంతంగా పర్యావరణ హిత కేంద్రంగా అభివృద్ధి చేయడమే మన లక్ష్యమని తిరుపతి నగరాభివృద్ధి సంస్థ చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఉదయం తుడా వైస్ చైర్మన్ ఆర్.గోవిందరావుతో కలిసి ఆయన అవిలాలచెరువు క్షుణ్ణంగా పరిశీలించారు. చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాల మేరకు తిరుపతిని ఒక స్మార్ట్‌సిటీగా మాత్రమే కాకుండా, ఆహ్లాదకరమైన నగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అవిలాల చెరువును తిరుపతి ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని, తుడా చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటన్నారు. పేరూరు చెరువు నుండి సప్లై చానల్స్ ద్వారా మంచినీటిని అవిలాల చెరువుకు అనుసంధానిస్తామన్నారు. తిరుపతిలో భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం



అడుగులు వేస్తుందని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్పష్టంచేశారు. చెరువు చుట్టూ రివిట్‌మెంట్ బండ్ (గట్టు) బలోపేతం, సుందరీకరణ వాకింగ్ ట్రాక్ వంటి చేపట్టవలసిన పనులను చైర్మన్, వైస్ చైర్మన్ పరిశీలించారు. రాబోయే వర్షాకాలం లోపు కీలక పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా చెరువు పరిసరాల్లో భారీగా మొక్కలు నాటాలని, 'గ్రీన్ బెల్ట్' అభివృద్ధి చేయాలని సూచించారు. పిల్లల కోసం ప్రత్యేక ప్లేఏరియా, ఓపెన్ జిమ్ ఏర్పాటుపై చర్చించారు. చెరువులోకి మురుగునీరు చేరకుండా నిర్మించాల్సిన డైవర్షన్ ఛానల్స్ నిర్మాణాలపై చర్చించారు. రాత్రి సమయంలో సందర్శకులకు ఇబ్బంది కలగకుండా సోలార్ విద్యుత్ దీపాలు హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అవిలాల చెరువుకు అభివృద్ధి చెందితే దాదాపు 1000మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వైస్‌చైర్మన్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును నిరంతరం పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. నీరు కలుషితం కాకుండా అత్యాధునిక సాంకేతికతను వినియోగించేలా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఇక్కడ బోటింగ్ సౌకర్యం కల్పించే దిశగా కూడా మేము ఆలోచిస్తున్నామన్నారు. పనుల్లో నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని,నిధుల కొరత లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, తిరుపతిరూరల్ తహసీల్దార్ జనార్దన్ రాజు, తుడా సెక్రటరీ డా.యన్.వి.శ్రీకాంత్ బాబు,ల్యాండ్ ఆఫీసర్ సుజన, రిటైర్ ఆర్డీఓ బాలయ్య, ఎస్ఈ రవీంద్రయ్య, హార్టికల్చర్ అధికారి మాలతి, సర్వేయర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌పై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి ఆదేశాల మేరకు ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ గురించి జిల్లా



కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, పబ్లిక్‌హెల్త్, కాలుష్యం నియంత్రణ మండలి, స్వచ్ఛందసంస్థలతో చర్చించి నివేదికను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, ప్రిన్సిపల్‌బెంచ్ న్యూఢిల్లీ వారికి నివేదిక తయారు చేయడంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు ఇచ్చే నివేదికను బట్టి తుది నివేదికను తయారు చేసి పంపించాలన్నారు.

# ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్ పథకాలపై అవగాహన కల్పించాలి : డీఆర్‌ఓ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్, ప్రధానమంత్రి లఘు వ్యాపారి మాన్‌ధన్, పథకాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిఆర్‌ఓ కే.మోహన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని డిఆర్‌ఓ ఛాంబర్ సమీపంలోని ప్రత్యేక సమావేశం మందిరంలో జిల్లాకార్మికశాఖ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికుల సాంఘిక భద్రత చట్టంపై రెండు పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేబర్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ ఆలోచన పాల్గొన్నారు. డిఆర్‌ఓ మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకు భారత ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టుతున్నదని వాటిపై విస్తృతంగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్, ఈ పథకములకు అర్హులు:ఈ పింఛను పథకానికి వీధులలో బండ్లపై అమ్మేవారు రిక్షా కార్మికులు, భవననిర్మాణ కార్మికులు, వ్యవసాయు కూలీలు, మధ్యాహ్న భోజన పనివారు, బీడీ పనివారు, ఇటుకల బట్టీ పనివారు, చేనేత పనివారు, చర్మకారులు



ఇండ్లలో పని చేసేవారు అయినటువంటి అసంఘటిత కార్మికులందరూ కూడా ఈ పథకానికి అర్హులే, నెలసరి ఆదాయం రూ.15000లోపు కలిగియున్న వారందరూ అర్హులు, 18 నుండి 40 సంవత్సరములలోపు వారు ఈ పథకంలో చేరుటకు, ఈ పించను పథకానికి స్వయం ఉపాధిదారులు దుకాణా యజమామలు, రీటైల్ వ్యాపారులు, రైస్‌మిల్లు యజమానులు, ఆయిల్ మిల్లు యజమానులు, కమీషన్ ఏజెంట్లు, రియల్ ఎస్టేట్ బ్రోకర్స్, చిన్న హోటళ్ళ యజమానులు, హోటల్స్, రెస్టారెంట్ వంటి ఇతర లఘువ్యాపాదులు ఈ పథకానికి అర్హులే. ఆదాదుపు పన్ను చెల్లించని వారు, వార్షిక టర్నోవర్ కోటి యాభై లక్షల లోపు (1.50 కోట్లు ఉన్న వారు,18 నుండి 40 సంవత్సరములలోపు వారు, ఇఎస్ఐ, ఇపియఫ్ నేషనల్ పెన్షన్ స్కీంలో నమోదు కానివారు ఈ పథకమునకు అర్హులు ఈ పథకము పథరములు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతుంది. లబ్దిదారులు చెల్లించే ఎల్ఐసి పూర్తి భాధ్యత వహిస్తుంది. బ్యాంకు అకౌంట్ నుండి ఎల్ఐసి వారికి నేరుగా ప్రతీ నెల ప్రీమియం చెల్లించే సదుపాయం ఉన్నది. దీని నిమిత్తం బ్యాంకు వారికి సమ్మతి పత్రమును సమర్పించవలసి ఉంటుందిని, లబ్ధిదారులు ప్రతీనెల చెల్లించే ప్రీమియం వివరాలు, అకౌంట్లో జమ చేయబడిన వివరాలు ఎప్పటికప్పుడు మొబైల్ యాప్ ద్వారా తెలుసుకునే సౌకర్యం కూడా కలదు. వివరించారు. ఈ కార్యక్రమంలో ఆనందబాబు, రాజయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో మొక్కలు నాటడంలో ఆంతర్యమేమిటి..?

### తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్న తొట్టంబేడు రెవెన్యూ అధికారులు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం తొట్టంబేడు పంచాయతీ బీడీ కాలనీ సమీపంలో చెన్నై రోడ్డు పక్కన మిలిటరీ భూమి కొనుగోలు పేరుతో చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని చెట్లను నాటుతున్నారు. ఈ భూములు విలువ కోట్ల రూపాయలు విలువ చేస్తుంది. అతను మిలిటరీ పేరుతో 5 ఎకరాలు భూమి కొనుగోలు చేశాడు. ఆ భూమి చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములు అన్నింటినీ ఆక్రమించుకొని వాళ్ల కుటుంబీకులు పేర్ల మీద సర్వే నెంబర్లను సబ్ డివిజనల్‌గా మార్చి ప్రభుత్వ అసైన్మెంట్ భూములను అడ్డదారిలో పట్టాలు సృష్టించినట్లు తొట్టంబేడు తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానికులు ఈ ఆక్రమణలపై విచారణ చేపట్టాలని రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. గత వైసిపి పాలనలో తొట్టంబేడు ఇన్చార్జి తాహసిల్దారుగా పనిచేస్తున్న రెవెన్యూ అధికారి ఈ కబ్జాదారుడికి తప్పుడు రికార్డులను సృష్టించి, ఫ్రీ హోల్డ్‌లో భూములు పెట్టి అప్పనంగా అడ్డదారిలో ఈ భూములకు రికార్డులు సృష్టించినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. ఏది ఏమైనా ప్రభుత్వ డీకేటి భూములను చట్ట ప్రకారంగా అమ్మినా, కొన్నా చల్లదనే నిబంధన ఉంది. ప్రభుత్వ భూములను సుమారు 25ఎకరాల్లో చెట్లను నాటుతున్నారు. ఈ ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి పనులను ఆపమని కూడా చెప్పారు. అయినప్పటికీ సైతం లెక్కచేయకుండా చెట్లు నాటే కార్యక్రమం చేపడుతున్నారు. ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణలుపై ఇప్పటికే గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు పంచాయతీ బీడీ కాలనీ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమి స్థలంలో రెవెన్యూ అధికారులు ఈ స్థలంలో చెట్లు నాటొద్దు అని ఆదేశాలు జారీ చేసినప్పటికీ యదేచుగా భూములను ఆన్లైన్లో మార్పిడి చేయడం కోసం రాళ్ళల్లో రప్పల్లో నీలగిరి తైలం చెట్లను నాటుతున్నారు.






# గూడూరు ఏఎంసీ మాజి ఛైర్మెన్ హఠాన్మరణం

### ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ దిగ్భ్రాంతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** సీనియర్ రాజకీయ నాయకులు తీర ప్రాంత ప్రజల ఆశా జ్యోతి గూడూరు ఎఎంసి మాజి ఛైర్మెన్ యరటపల్లి జానకిరామిరెడ్డి హఠాన్మరణం చెందారు. ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొందుతూ అక్కడే ఉన్న ఆయన గురువారం వేకువ జామున గుండెపోటుకు గురై మృతి చెందారు. ఆయన మృతి వార్త తీరప్రాంతంలో దావానలంలా వ్యాపించి దుఃఖః సాగరంలో మునిగారని చెప్ప వచ్చు. పార్టీలకు అతీతంగా తమ గ్రామ ప్రజల అభివృద్ధికి కృషి చేశారాయన. దీంతో పాటు స్వంతం గ్రామంలోని ఆలయాల అభివృద్ధితోపాటు తమ్మినపట్నం, లింగవరం గ్రామాల్లోని కోదండరామాలయం, బంగారమ్మగుడి, తూర్పుకనుపూరులో ముత్యాలమ్మ దేవస్థానం, శివాలయ నిర్మాణం, కలవకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పునరుద్దరణలో తనదైన



ముద్ర వేశారని చెప్పవచ్చు. ప్రధానంగా తూర్పుకనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం అభివృద్ధిలో ఆయన చెరగని ముద్ర వేశారు. చిన్న గుడిలా ఉన్న అమ్మవారి దేవస్థానం నేడు రాష్ట్రంలోనే ఆదాయ సముపార్జనలో మొదటి పదిలో ఒకటిగా మారిందంటే ఆయన కృషి ఎనలేనిది. దేవస్థానం ధర్మకర్తల మండలిలో తనే పదవి అలంకరించే అవకాశం ఉన్నా తన వారిని నియమించు కోవడం వెనుక ఉండి అభివృద్ధి పనులు చేయించడం ఆయన గొప్పతనం. ఆయన చెరగని ముద్ర వేసిన ఆయా గ్రామల్లో చేస్తున్న దేవాలయాల పునఃప్రతిష్ట, అభివృద్ధి కార్యక్రమాలు ఆ భగవంతునికే కన్ను కుట్టిందా అని ప్రజలు రోధిస్తున్నారు. దాతలను ఒప్పించడమే కాకుండా వారి పర్యవేక్షణలోనే పనులు చేస్తూ వాళు సైతం మరికొంత మొత్తం కేటాయించాలని అన్నా కాదనలేని విధంగా చేయడంలో ఆయన మంచితనం తెలుస్తుంది. ఆయన హఠన్మరణంపై తీర ప్రాంత గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు తీవ్ర భావోద్వేగానికి లోనైయ్యారు. గూడూరు ఎఎంసి మాజి ఛైర్మెన్ యరటపల్లి జానకిరామిరెడ్డి మృతి పట్ల ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒక మంచి నాయకుడు, తీర ప్రాంతంలో ప్రాంతంలో చెరగని ముద్ర వేసిన నాయకుడిని పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల పార్లమెంట్ సభ్యులు ఎం గురుమూర్తి మాట్లాడుతూ ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయినట్లు తెలిపారు. ఇంకా వైకాపా ఎంఎల్‌సి మేరుగ మురళీధర్, తిరుపతి జిల్లా వైకాప అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, చిల్లకూరు మండల నాయకులు రాజనేని పిచ్చయ్యనాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, సిపిఐ కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్, చిల్లకూరు మాజి ఎంపిపి దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, చిల్లకూరు పట్టాభిరెడ్డి, పెనుబోలు జానికిరామిరెడ్డి, మారంరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, ఇంకా పలువురు నాయకులు కోట, వాకాడు, చిట్టమూరు, గూడూరు రూరల్, పట్టణానికి చెందిన పలువురు నాయకులు తమ ప్రగాఢ సంతాపం తెలియచేశారు.

# కాణిపాకం పిహెచ్‌సిలో స్టాఫ్ నర్సులదే పెత్తనం

(మొదటిపేజీ తరువాయి)

మెడికిల్‌ఆఫీసర్‌గా డాక్టర్ స్వాతీ సింధురా, వైద్య అధికారిణి రాజేశ్వరి, ఐరాల మండల ఆరోగ్య విస్తరణ, కారిగా వి.శివయ్య, పిహెచ్ఎన్‌గా యాదవతి,సూపర్ వైజర్లుగా నగరత్నమ్మ, మనోహర్‌లు, ల్యాబ్ టెక్నీషియన్‌గా హరిత, ఫార్మా సిస్టర్ పోస్టు కాళీ, స్టాఫ్ నర్సులుగా మోహన ప్రియా, ఉమామహేశ్వరి, సుశీల, యుడిసిగా దేవకుమార్, అటెండర్లుగా పార్థీభన్ తులసి తదితరులు విధులు నిర్వహిస్తున్నారు. అందులో స్టాఫ్ నర్సులదే కాణిపాకం ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో పెత్తనం చెలాయిస్తూ హవా చేస్తున్నారని తెలిసిం. ప్రజలు ప్రశ్నఇస్తే మాఅస్పత్రి మాఇష్టం అని స్టాఫ్ నర్సులు ధీమా వ్యక్తం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.. వైద్య అధికార్లు లేని సందర్భాలలో స్టాఫ్ నర్సులే వైద్య అధికార్లు అవతారం మెత్తి ఓపి లకు వచ్చిన రోగులకు వైద్య సేవలు అంస్తున్నట్లు తెలిసిం. గ్రామీణ ప్రాంతాల నుంచి రోగులు ఉచిత వైద్యం కోసం వస్తే స్టాఫ్ నర్సులు అసభ్యకరంగా మాట్లాడి రోగులు పట్ల వివక్షత పాటించడం మామూళ్లు అయిందని పేరు చెప్పటానికి ఇష్టపడని వైద్య సిబ్బందే బహిరంగంగా చెప్పుతున్నారు. స్టాఫ్ నర్సులు చిత్తూరు పట్టణంలో నివాసం ఉంటూ విధులకుసకాలంలోహజరు కాక సమయ పాలన పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కొందురు సిబ్బంది చెప్పారు. స్టాఫ్ నర్సులు మొక్కుబడిగా విధులకు హాజరైనా సెల్‌ఫోన్లోతో మాట్లాడుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని కొందరు సిబ్బంది ఆరోపిస్తున్నారు. స్టాఫ్ నర్సులు రాత్రిపూట విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని వైద్య సిబ్బంది వెల్లడించారు. స్టాఫ్ నర్సులు అధికారాన్ని చెలాయించడం, వారు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం కారణంగా పలు




వురు వివిధ రకాల వ్యాధిగ్రస్తులు మానసికంగా అవస్థలు పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కావున ఇప్పటికైనా సంభంధించిన చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికార్లు స్పంచి కాణిపాకం ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులుపై సమగ్రమైన విచారణ జరిపి రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అంంచే విదంగా తగు చర్యలు తీసుకోవాలని పలువురు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నియోజక వర్గ అభివృద్ధి కోసం కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే నెలవల

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:**



సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, ఆమె తండ్రి మాజీ పార్ల మెంట్ సభ్యులు, శాశన సభ్యులు , తెలుగు దేశం పార్టీ నియోజకవర్గం ఇన్ చార్జీ నెలవల సుబ్రమణ్యం, గురువారం నియోజక వర్గం అభివృద్ధికి, అంతే కాకుండా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను పరిస్కారం నియోజక వర్గం అభివృద్ధికి సహకరించాలని గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు.

## వడ్డిపాలెంలో నివాస స్థల వివాదం

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చిల్లకూరు వడ్డిపాళెం గ్రామంలో ఉన్న నివాస స్థలం విషయంపై ఇరు వర్గాల మధ్య వివాదం గురువువారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే వడ్డిపాలెం గ్రామ కంఠంలోని సర్వే నెంబర్ 3 లో ఉన్న 0.03 సెంట్ల నివాస స్థలం గ్రామానికి చెందిన మద్దూరి అంకయ్య పేరు మీద ఉంది.దీంతో ఆ స్థలానికి చుట్టూ ఫెన్సింగ్ లాగి ఉండగా అదే గ్రామానికి చెందిన కొంతమంది మాది స్థలం అంటూ ఆ ఫెన్సింగ్ ను కర్రలతో తొలగించారు.ఈ వివదాం కాస్త స్థానిక పోలిస్ స్టేషన్ కు చేరడంతో ఎస్సై దారం ఆదిలక్ష్మి గ్రామానికి చేరుకొని గొడవని సర్దుమనుగేలా చేశారు.ఇరు వర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నివాస స్థలం విషయంపై లోతుగా విచారణ చేస్తామన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు



**బి యన్ కండ్రిగ మేజర్ న్యూస్:** సత్యవేడు మండలం ఆంభాకం టు మదనంజేరి మార్గంలో ఓ మామిడి తోటలో పేకాట స్థావరంపై స్థానిక పోలీసులు దాడులు జరిపారు.ముందస్తు సమాచారం మేరకు స్థానిక ఎస్సై సాయినాథ్ చౌదరి ఆధ్వర్యంలో పోలీసు బృందం మంగళవారం రాత్రి 6.30 గంటల సమయంలో ఆంభాకం గ్రామానికి చేరుకున్నారు.గ్రామానికి సమీపంలో గుట్టు చప్పుడు కాకుండా బెట్టింగ్ పెట్టి ఆడుతున్న పేకాట స్థావరంపై దాడులు జరిపి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు తప్పించుకొని పరారయ్యారు.ఈ నేపథ్యంలో పేకాట స్థావరంలో బెట్టింగ్ సొమ్ము 3250 రూపాయలను,ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఈ సందర్భంగా ఎస్ఐ సాయినాథ్ చౌదరి పేర్కొన్నారు.

## రైజింగ్ స్టార్ అవార్డులకు పివికేయన్ విద్యార్థులు ఎంపిక

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:**



పివికేయన్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్వీయూ యూనివర్సిటీ తిరుపతి ప్రతిష్టాత్మకమైన రైజింగ్ స్టార్-2026 అవార్డులకు ఎంపిక కావడం కళాశాలకే కాకుండా జిల్లా స్థాయిలో గర్వకారణంగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ జీవనజ్యోతి పేర్కొన్నారు. ఈ అవార్డులను ఎస్వీయూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ టి నరసింహారావు రిజిస్టర్ యం.భూపతి నాయుడు చేతుల మీదుగా రైజింగ్ - 2026అవార్డులను కళాశాల విద్యార్థులు వివిధ విభాగాలలో తమ ప్రతిభ అకాడమిక్, స్పోర్ట్స్, ఎన్ సిసి, ప్రతిభ నైపుణ్యాలకు విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ జీవనజ్యోతి తెలిపారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలకు చేరాలని ఆ ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల విషయంలో అధ్యాపకుల మార్గదర్శకత్వం కళాశాల అందించిన అనుకూల వాతావరణం కీలక పాత్ర పోషించిందని అధ్యాపకులు పేర్కొన్నారు. అవార్డులు ఎంపికైన విద్యార్థులకు కళాశాల అధ్యాపకులు , విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వయసు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగేంద్ర కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి జయచంద్రుడు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎన్ .రామ్మూర్తి డాక్టర్ జి రాజేష్ కుమార్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాంజలి 2.0 శిక్షణ



**యాదమరి, మేజర్ న్యూస్:** యాదమరిలో ఒక రోజు విద్యాంజలి 2.0శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించి నట్లు మండల విద్యాశాఖ అధికారులు మహబూబ్ భాష,హెచ్.ఎల్.ఎన్ ప్రసాద్ తెలియజేసారు.అన్ని ప్రాధమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు,పాఠశాల కమీటి చైర్మన్స్ ఈశిక్షణ వినియోగించుకున్నారు.పాఠశాల లకు కావలసి మౌలిక వసతులను గుర్తించడం, వాటి కి సామజిక బాధ్యత పై చర్చించడం జరిగింది అని వారుతెలిపారు. కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ హెచ్.యం.ఎ.పి లలిత, ఉపాధ్యాయులు నాగభూషణం,రమేష్ ఆర్.పి గా వ్యహరించారు.జిల్లా విద్యా శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ ఈకార్యక్రమం నకు విచ్చేసి పర్యవేక్షించడం జరిగింది.

## రోడ్డు ప్రమాదాల నివారణకు 'టోల్ ప్లాజా అధికారులతో చర్చించిన డిఎస్పీ

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా



సూళ్లూరుపేట పట్టణ ప్రాంతం సమీపంలో ఉన్న జాతీయ రహదారి హోలీ క్రాస్ జంక్షన్ లో రోడ్డు ప్రమాదాలతో ఎంతో మంది మృతి చెందారని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి నాయుడుపేట డియస్పి చెంచుబాబు, సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి క్రిష్ణ , ఎస్సై బ్రహ్మానాయుడు, గురువారం టోల్ ప్లాజా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ జంక్షన్ లో రోడ్డు ప్రమాదాలు నియంత్రణకు స్థానిక పోలీసులకు సహకరించాలని వారితో చర్చించారు.

## శ్రీవారి ప్రసాదంపై రాజకీయ కుట్రలు ఆపాలి

: తిరుపతి ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను దెబ్బతీసేలా తెలుగుదేశం పార్టీ చేస్తున్న నీచ రాజకీయాలను ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. తిరుమలను రాజకీయ రణక్షేత్రంగా మార్చడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిల్లీలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం వివాదంలో ఉన్న భోలే బాబా డైరీ, ప్రీమియర్ డైరీ వంటి సంస్థలు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాం నుంచే నెయ్యి సరఫరా చేస్తున్నాయని గుర్తు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, కొందరు సరఫరాదారుల సిండికేట్‌ను అరికట్టి, పారదర్శకమైన టెండర్ విధానం ద్వారా అందరికీ సమాన అవకాశం కల్పించామని వివరించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. నెయ్యి నాణ్యతపై అనుమానం వచ్చిన వెంటనే అప్పటి చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి బాధ్యతాయుతంగా స్పందించి, ఆ నమూనాలను మైసూర్ లోని సిఎఫ్‌టిఆర్ఐ కి పంపారని, నాణ్యత లేని సంస్థలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం జరిగిందని తెలిపారు. కానీ నేడు టిడిపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ఆ నివేదికలను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. నెయ్యిలో జంతువుల కొవ్వు లేదని సీబీఐ చార్జ్ షీట్ లోనే స్పష్టంగా ఉందని, అయినా వైఎస్సార్సీపీపై బురద చల్లడమే లక్ష్యంగా టిడిపి అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఎంపీ విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇటువంటి "డైవర్షన్ పాలిటిక్స్ "కు తెరలేపారని ఆయన ధ్వజమెత్తారు. వై.వి. సుబ్బారెడ్డి దేవునిపై భక్తిశ్రద్ధలతో దేశవ్యాప్తంగా సుమారు 2 వేలకు పైగా ఆలయాలను నిర్మించి హిందూ ధర్మ ప్రచారానికి కృషి చేశారని, అలాంటి వారిపై అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన వేంకటేశ్వర స్వామి ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న వారికి ఆ స్వామివారే తగిన బుద్ధి చెబుతారని ఎంపీ హెచ్చరించారు.

## దుర్గమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే దంపతులు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ దంపతులు గిరింపేటలోని శ్రీ దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గురువారం వివాహ వార్షికోత్సవం సందర్భంగా సతీమణి ప్రతిమ గురజాలతో కలిసి శ్రీ దుర్గమ్మను, అనంతరం శివాలయంలో శివగామి సుందరి అమ్మ సమేత చిదంబర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణ కుంభ స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం, పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే దంపతులను అర్చకులు ఆశీర్వదించగా, స్థానిక నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



## అంబటి రాంబాబు సంస్కారవంతుడా?

-జగన్ కితాబు ఇవ్వడం విడ్డూరంగా ఉంది

-జనసేన ఇన్చార్జ్ కిరణ్ రాయల్ మండిపాటు

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** అంబటి రాంబాబు సంస్కారవంతుడని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కితాబు ఇవ్వడం చాలా విడ్డూరంగా ఉందని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇంచార్జ్ కిరణ్ రాయల్ మండిపడ్డారు.గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అంబటి రాంబాబుకు త్రిబుల్ ఎక్స్ రాంబాబు అని పేరు పెట్టాలనీ,ఆ సర్ఫ్ ప్యాకెట్ కు ఇతడిని బ్రాండ్ అంబాసిడర్‌గా పెడితే మరింత బాగుంటుందన్నారు. నేను కరప్ట కాదు..లెస్ కరప్ట అని స్వయంగా అంబటి ఒప్పుకున్నారన్నారు.అంబటి కాపు నేత అని,టైగర్ లాగా రాజకీయం చేస్తున్నాడని జగన్ చెప్పడం చూస్తుంటే నవ్వేస్తుందన్నారు.అంబటి కాపు కులానికి ఒక మాయని మచ్చ అని దుయ్యబట్టారు.ఆరు కిలోమీటర్లు ఉన్న అంబటి ఇంటికి జగన్మోహన్ రెడ్డి ఆరు గంటలు సమయం తీసుకుని చేసింది పరామర్శ యాత్ర కాదని,దండయాత్రని చీత్కరించారు. శ్రీవారి లడ్డూలో వినియోగించే నెయ్యిలో కల్తీ జరిగిందని సాక్షాత్తు శ్రీవారి ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులు స్పష్టంగా చెప్పారన్నారు.ఆయన ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదన్నారు. స్వామి వారి గర్భగుడిలో శ్రీవారిని తాకి కైంకర్యాలు ఎన్నో ఏళ్ల పాటు నిర్వహించిన వ్యక్తి రమణ దీక్షితులు అన్నారు.వైసీపీవి ఎప్పుడూ డైవర్షన్ పాలిటిక్స్ అని,అందుకే కల్తి నెయ్యి అంశాన్ని డైవర్ట్ చేయడానికి కుల రాజకీయాలను తెరపైకి తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసీపీ వ్యవహారం చూస్తుంటే.. త్వరలో బూతులు నేర్పే యూనివర్సిటీని నెలకొల్పాలన్న ఆలోచనలో ఉన్నట్లు స్పష్టమవుతోందన్నారు.సమావేశంలో జనసేన నాయకులు ఆకేపాటి సుభాషిణి,కిషోర్, మనోజ్, సాయి దేవ్, నవీన్, లోకేష్, సాయి పాల్గొన్నారు.



## పల్లెలో వాడ వాడల బెల్టు షాపులు..

పేదల రక్తాన్ని పీల్చుకొంటున్న మధ్యం వ్యాపారులు

- కళ్ళుండి చూడలేని స్థితిలో ఉన్న ఎక్సైజ్ శాఖ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ధనికుల వాళ్ళ సంపాదన కోసం బక్కచిక్కిన సామాన్య ప్రజల రక్తం పిల్చుకొంటున్న మధ్యం షాపు యజమానులు, కళ్ళుండి చూడలేని పట్టించు కోని ఎక్సైజ్ శాఖ అదికారులు, అందిన వరకు దోచుకోవడమే లక్ష్యంగా పల్లెల్లో వాడ వాడల బెల్టు షాపులు. ఫ్రభుత్వం ఎన్నికల్లో రూ.99లకే పేదవాడికి మందు అన్నారు. 16 నెలల తర్వాత అంతా తూచ్ అన్న చందంగా రూ.99 లది రూ.110కి అమ్ముకునేందుకు మధ్యం షాపులకు వెసులు బాటు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం, కాని మధ్యం షాపు యజమానులకు అది చాలదు అన్నట్లు ' సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాల్లో ఉన్న ప్రతి దళిత, గిరిజన, కాలనీలలో ఉన్న పేదల నుంచి సపాధనే ధ్యేయంగా పెట్టుకొని బాటిల్ పై మరో 10 రూ . అధనంగా గ్రామాల్లో ప్రతి 20 కుటుంబాలకు ఒక బెల్టు షాపులను ఏర్పాటు చేసుకొంటూ ప్రతి షాపుకి 10 వేలు చొప్పున వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఒక తంతు అయితే గ్రామాల్లో బెల్టు షాపుల నిర్వాకులు బాటిల్ పై 50 రూ . ముక్కు పిండి వసూలు చేస్తూ పేదల కుటుంబాలను గుల్ల చేస్తున్నారని పల్లే ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఈ విధంగా పేదలను సొమ్మును దోచుకొన లేదని కూడ ప్రజలు నుంచి వినిపిస్తున్నాయి. ఉన్నవాడు లేని వాడి సొమ్మును దోచుకు తింటున్న ఇటు ప్రభుత్వం నుంచి కాని ఆ శాఖ అధికారులు పట్టించు కోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక 99 రూ మధ్యం బాటిల్ సుమారు అదనంగా 80 రూపాయలను అటు మధ్యం షాపుల యజమానులు, ఇటు బెల్టు షాపుల నిర్వాకులు పేదల నుంచి దోచుకు తింటున్నారని మధ్యం ప్రియులు వాపోతున్నారు. ఇకనైనా చొరవ తీసుకుని పల్లెలను ప్రశాంతంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కులాల పేరుతో వివాదాలు తగవు

**రొంపిచర్ల మేజర్‌న్యూస్:**



మండలంలోని పెద్దమల్లెల గ్రామపంచాయతీ పరిధిలోని గాజులపల్లికి చెందిన గుండ్లూరి శ్రీనివాసులు ఎస్సీ కులా నికి చెందిన వ్యక్తేనని ఏబీఎన్ఎస్ జేఏసీ రాయలసీమ అధ్యక్షులు గుర్రం నారాయణ స్పష్టం చేశారు. దళితుడు గుండ్లూరి శ్రీనివాసులు తన పొలంలో ఉలవ పంటను దౌర్జన్యంగా అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణాల కులానికి చెందిన మునిరామయ్య, మంగమ్మ దౌర్జన్యంగా ఉలవ పంటను కోశారని తెలిపారు. ఇదేమని అడిగితే అడ్డు వస్తే నిన్ను చంపేస్తామని బెదిరించినట్లు తెలిపారు. దీంతో ఆయన రొంపిచెర్ల పోలీసులు ఆశ్రయించారు. అయితే రాయల్ పీపుల్ ఫ్రంట్ నాయకులు రొంపిచెర్ల పోలీస్ స్టేషన్ కు వచ్చి రాయల్ పీపుల్ ఫ్రంట్ నాయకులు, ముని రామయ్య, అతని కుటుంబ సభ్యులు గుండ్లూరి శ్రీనివాసులుపై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. దీంతో ఏబీఎన్ఎస్ జేఏసీ రాయలసీమ అధ్యక్షులు గుర్రం నారాయణ కూడా రొంపిచెర్ల మండల ఎస్ఐ మధుసూదన్ కు ఫిర్యాదు చేశారు. భూ సమస్యను భూ సమస్య వరకే పరిమితం చేసి పరిష్కరించుకోవాలని, కులాల పేరుతో గొడవలు రెచ్చగొట్టడం సమాజానికి మేలు కాదని గుర్రం నారాయణ అన్నారు. కోర్టులో ఏ విధమైన ఉత్తర్వులు వెలువడితే దానిని అనుసరించి వెళ్ళాలని కోరారు. అతను ఎస్సీ కాదని నిర్ధారించే హక్కు వారికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలతో గ్రామాల్లో శాంతిభద్రతలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.



## రోబోటిక్ ఫెస్ట్'కు డాలర్స్‌కు ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎంఆర్ పల్లి న్యూ బాలాజీ కాలనీలోని మ్యాపిల్ స్కూల్ ఆధ్వర్యంలో ఈనెల 7 తేదీ శనివారం నిర్వహించునున్న 'రోబోటిక్ ఫెస్ట్' కు ముఖ్య అతిథిగా హాజరుకావాలని తుడ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు గురువారం తుడా చైర్మన్ ను ఆయన కార్యాలయంలో మ్యాపిల్ స్కూల్ ప్రతినిధులు పుష్పగుచ్ఛం, ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానం పలికారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై వారికి అవగాహన కల్పించడానికి ఈ రోబోటిక్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. నేటి తరం విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాల్లో పట్టు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. మ్యాపిల్ స్కూల్ ఇలాంటి వైవిధ్యభరితమైన కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని, తప్పకుండా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మ్యాపిల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా తలాటం సుబ్బారావు



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** గురువారం స్థానిక కరకంబాడి రోడ్డు లోని ఎస్ఎస్.ఫంక్షన్ హాల్ నందు వినాయక సాగర్ వాకర్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా పనిచేసి పదవి విరమణ చేసిన తలాటం సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ వాకర్స్ శ్రేయస్సు కొరకు ఆరోగ్య పరిరక్షణ కొరకు,అలాగే పార్క్ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, తన పదవి రావడానికి కారణమైన ప్రతిఒక సభ్యునికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబ శివారెడ్డి, కోశాధికారి కృష్ణమూర్తి, రామస్వామి,సాయి కృష్ణంరాజు, పురుషోత్తం, సాయిబాబా రెడ్డి, కామేశ్వరరావు, వెంకటేశ్వరరాజు సుకుమార్ రాజు,శంకర్ రాజు, శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో పరార్లో ఉన్న మరో నిందితుడు అరెస్టు



**బి ఎన్ కండ్రిగ, మేజర్‌న్యూస్:** సత్యవేడు పోలీసు స్టేషన్లో నమోదు అయిన గంజాయి కేసుకు సంబంధించి పరార్లో ఉన్న మరో నిందితుడు దినకరన్(27)ను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు.నిందితుడ్ని మీడియా ముందు ప్రవేశపెట్టారు. కేసుకు సంబంధించి ఎస్ఐ సాయినాథ్ చౌదరి కథనం మేరకు వివరాలు ఇలా సత్యవేడు పట్టణం ఉలవ చేను కాలనీ సమీపంలో గంగ బ్రిడ్జి వద్ద 2025 డిసెంబరు మూడవ తేదీ రెండు కేజీల గంజాయితో యువకుడు మహేష్ పట్టు పడ్డారు.దీంతో పాటు నిందితుడి నుంచి మోటార్ సైకిల్ స్కూటీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన నిందితుడు మహేష్ ఉలవ చేను కాలనీవాసిగా గుర్తించారు.

## బోయకొండ గంగమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోనిచౌడేపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం దిగువపల్లిలో వేలసియున్న బోయ కొండ గంగమ్మ దేవస్థానం ఆధ్వర్యములో గురువారం రెండవ రోజు అత్యంత వైభవముగా లక్ష కుంకుమార్చన కార్యక్రమము ప్రారంభించారు. లక్ష కుంకుమార్చన కార్యక్రమములో ఉభయదారులుగా 108 మంది దంపతులు పాల్గొని వారి అభీష్టసిద్ధి కొరకు పూజ చేసి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏకాంబరం, అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులను సమాజ సేవలో భాగస్వామ్యం చేయండి

– శ్రీకాళహస్తి డిఎస్పీ నరసింహమూర్తి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** సమాజ సేవలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని శ్రీకాళహస్తి డిఎస్పీ నరసింహ పిలుపునిచ్చారు. గత మూడు రోజులుగా శ్రీకాళహస్తి ఆర్పీబిఎస్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి డిఎస్పీ నరసింహమూర్తి శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణం కోసం స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు కృషి చేయాలన్నారు. శిక్షణ పొందిన స్కౌట్స్ మాస్టర్లు పాఠశాల స్థాయి నుండే క్రమశిక్షణ, సేవ భావం వంటి ఉన్నత విలువలు పెంపొందించేలా కృషి చేయాలన్నారు. శివరాత్రి ఉత్సవాలకు కూడా స్కౌట్స్ అండ్ గైడ్స్ భక్తులకు తమ సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, లీడర్ అఫ్ ద కోర్స్ జి. వెంకటేశ్వర్లు పాఠశాల హెచ్ ఎం వెంకటయ్య జిల్లా ఇంచార్జి కార్యదర్శి జి. విజయకుమార్, యూత్ చైర్మన్ ఎస్ కె అజారుద్దీన్, రాష్ట్ర పరిశీలకులు డి.ఎల్ నారాయణ, స్కౌట్స్ మాస్టర్లు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా శ్రీకాళహస్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్

– పీఎం సూర్య ఘర్ సోలార్ సిస్టమ్ ప్రారంభం

– ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలనే లక్ష్యంతో టౌన్ బ్యాంక్ చైర్మన్ ఎస్. ఖాదర్ భాషా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచనలతో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో బ్యాంక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 7 కిలో వాట్స్ రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్, లాకర్లను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి హాజరై కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టౌన్ బ్యాంక్ చైర్మన్ ఎస్.ఖాదర్ భాషా మాట్లాడుతూ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకత్వంలో శ్రీకాళహస్తి పట్టణం అభివృద్ధి పథంలో దూసుకు పోతున్నట్టే, కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంక్‌ను కూడా అదే అభివృద్ధి బాటలో నడిపిస్తానని స్పష్టం చేశారు. బ్యాంక్‌కు త్వరలో ఏటీఎం. ప్రారంభోత్సవం నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. బ్యాంక్ ఆధునీకరణ చర్యలు పట్టణ ప్రజలకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడంలో కీలకంగా నిలవనున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోలా ఆనంద్, బ్యాంకు సీఈవో ధనంజనేయులు, కూటమి నాయకులు. బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

– విద్య, ఆరోగ్యం, భద్రతపై సమగ్ర సమీక్ష – డా.బిఆర్. సురేష్ బాబు

**కుప్పం,మేజర్ న్యూస్:** గుడుపల్లి మండలంలోని ఏపీ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను పి.కె.ఎం ఉడా చైర్మన్ డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు, కడ పిడి వికాస్ మరమ్మత్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థినులకు అందుతున్న పౌష్టికాహారం నాణ్యత, సిబ్బంది, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల సమస్యలు వంటి అంశాలపై బాలికలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అలాగే పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, హెల్త్ చెక్‌అప్‌ల నిర్వహణపై సమగ్రంగా సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు మాట్లాడుతూ, "మన సమాజ భవిష్యత్తు బాలికల చేతుల్లోనే ఉందని, బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత అత్యంత ముఖ్యమైనవని తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై సమాజం అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి బాలిక తన కలలను నెరవేర్చుకునేలా కుటుంబం, సమాజం బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, గుడుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కడ అడ్వైజర్ కమిటీ సభ్యులు వెంకటేష్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, గుడుపల్లి మండలం మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు హేమంబర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎస్.ఆర్. చంద్రశేఖర్, యూనిట్ ఇంచార్జి ప్రకాష్, సర్పంచ్ గోపాల్, సంబంధిత అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉగాది లోపు లక్ష టిడ్కో గృహాల పంపిణీ

– ఎండీ సునీల్ కుమార్ రెడ్డి వెల్లడి

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అర్హులైన లబ్ధిదారులకు ఉగాది పండుగ లోపు లక్ష టిడ్కో గృహాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని టిడ్కో గృహాల మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) సునీల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నాయుడుపేట మండల పరిధిలోని బిరుదవాడ వద్ద నిర్మించిన టిడ్కో గృహాల నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాయుడుపేట లేఅవుట్‌లో దాదాపు 2,000 ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, ప్రస్తుతం నిర్మాణ పనులు మరియు మౌలిక సదుపాయాల కల్పన పూర్తిగా తుది దశకు చేరుకున్నాయని ఎండీ తెలిపారు.మౌలిక వసతులకు ప్రాధాన్యం: అన్ని మౌలిక వసతులతో కూడిన లక్ష టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేసేలా ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉగాది నాటికి లక్ష ఇళ్లను లబ్ధిదారులకు హ్యాండ్ ఓవర్ చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, రిజిస్ట్రేషన్లు మరియు బ్యాంక్ లోన్ ప్రక్రియను పూర్తి చేసి వారిని ఇళ్లలోకి పంపేలా ప్లాన్ చేస్తున్నామన్నారు.హైవే పక్కనే, అత్యంత అనుకూలమైన ప్రైమ్ లొకేషన్‌లో ఈ ఇళ్ల నిర్మాణం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో టిడ్కో ఎస్.ఈ. మహేష్, సి.ఈ. మరియన్, మున్సిపల్ కమిషనర్ షేక్ .ఫజలుల్లా, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## ఉద్యోగుల బకాయిల పై బడ్జెట్లో పరిష్కారం చూపాలి

– ఏపీ, చిత్తూరు జిల్లా,ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వి.శివయ్య డిమాండ్



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఉద్యోగుల బకాయిలపై బడ్జెట్లో పరిష్కారం చూపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి. శివయ్య డిమాండ్ చేశారు. గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పి.ఎ విశ్వక్‌ను కలసి ప్రభుత్వ ఉద్యోగులు ఆర్థిక అంశాల గురించి వినతిపత్రం అందజేసారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళాలని వారు కోరారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల,ఆర్థిక ప్రయోజనాలు సుమారు 35 వేల కోట్లకు చేరుకున్న నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్లో నిర్దిష్టమైన కేటాయింపులు చేపట్టాలని లేనిపక్షంలో ప్రత్యాయంగా పరిష్కారం చూపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి. శివయ్య డిమాండ్ చేశారు. ఓ వైపు చట్టబద్ధమైన ఆర్థిక ప్రయోజనాలుతో పాటు వేతన సవరణ, 4 విడతల డి ఏ చెల్లింపు,సరెండర్ లీవులు చెల్లింపులు జరపాలని వారు కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా తరఫున జిల్లాలో ఉన్నటువంటి శాసనసభ్యులకు వినిత పత్రాలు అందజేస్తాము. ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు, విశ్రాంతి న్యాయమూర్తితో పిఆర్సి కమిషన్ ఏర్పాటు, మధ్యంతర భృతి, డి ఎ తదితర అంశాలను 2026 –2027 సంవత్సరం బడ్జెట్లో పొందుపరచాలని కోరుతున్నాము. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు సీపీఎస్ జిపిఎస్ విధానాలను సమీక్షించి ఏడాదిలోపు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చి ఉన్నారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వేలకోట్లు ప్రభుత్వం చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నందున ప్రత్యామయ పరిష్కారంగా మార్గంగా "బాకీ కి భూమి" అనే ప్రతిపాదనను ప్రభుత్వానికి సమర్పించుతున్నాము వేతన సవరణ కమిషన్ను వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వి. శివయ్య ఉపాధ్యక్షులు దేవినేని నరేష్ బాబు, చలపతి, కుప్పం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు మధు ఉదయ్ కుమార్, చిత్తూరు తాలూకా అధ్యక్షులు పి మోహన్ బంగారుపాలెం తాలూకా అధ్యక్షులు సురేంద్ర నాథ్ రెడ్డి తదితర పాల్గొన్నారు.

## టెక్నాలజీ బేస్డ్ వెస్ట్ మేనేజ్మెంట్ అంశంపై శిక్షణ



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** టెక్నాలజీ బేస్డ్ వెస్ట్ మేనేజ్మెంట్ అంశంపై హైదరాబాదులోని "అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా" లో ప్రారంభమైన మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో చిత్తూరు నగర పాలక సంస్థ నుంచి 8 మంది ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్లు, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు. నగరంలో ఎఫ్.ఎస్.టి, ఎఫ్ఎస్టీపీఎస్ ల నిర్వహణ, సాంకేతికతతో సానిటేషన్ కార్యక్రమాల అమలుపై మూడు రోజులు శిక్షణా కార్యక్రమంలో వీరు శిక్షణ పొందనున్నట్లు కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్ తెలిపారు. నగరంలో మేరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శిక్షణ కార్యక్రమంలో కేశవ రాజ్, హరి కిషన్, అశోక్, నవీన్, గోపి, చైతన్య, రూపేష్, రిజ్వాన్ పాల్గొన్నారు.

# కాణిపాకంలో వైభవంగా సంకష్టహర గణపతి వ్రతం

### ఘనంగా బంగారు రథోత్సవం... ఈఓ కె.పెంచల కిషోర్



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో బుధవారం అత్యంత వైభవంగా ఉదయం 10నుంచి 11గంటల వరకు సాయం త్రం 5 నుంచి 6 గంటల వరకు రెండు బ్యాచ్ లుగా స్వామి వారి ఆస్థాన మండపంలో నిర్వహించిన సంకటహర గణపతి వ్రతంలో పలువురు భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చు



కున్నారని ఆలయ ఈఓ కె.పెంచలకిషోర్ తెలిపారు. అలాగే సాయంత్రం 7నుంచి 8 గంటల వరకు బంగారు రథోత్స వం, ఘనంగా నిర్వహించామని ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. ఈపూజా కార్యక్రమంలో పలువురు భక్తులు, స్థానికులు పాల్గొని పూజలు నిర్వహించుకున్నారన్నారు. ఒక్కటికెట్ ధర 350 రూపాయలు ఒక్కటికెట్‌కు ఒకరు అనుమతి అని వారు స్పష్టంచేశారు. సంకటహర చతుర్థి ప్రతి నెల పూర్ణమి తరువాత వచ్చే చవితి రోజున భక్తులు సౌకర్యార్థం సంకట హర గణపతి వ్రతం నిర్వహించడం అనువాయితిగా మారింది. అందులో సంకట అనగా కష్టములు, హర అనగా నసింప చేయునది, చతుర్థి అనగా 4వ తిథి విఘ్నములకు అధిపతి అయిన గణపతికి ప్రీతికర మైన తిథి కావున పర్వదినాన్ని పురష్కరించుకొని విద్య, ఉద్యోగం, వ్యాపారం, వివాహం,ఆరోగ్యం తదితర విషయా లలో కల్గునటువంటి ఒడిదుడుకులను అధికమించటకు ఈసంకట హర గణపతి చతుర్థి వ్రతమును పురాణంలో మహర్షులు తెలియజేసియున్నారన్నారు. అటువంటి ఈవ్రతం ను వినాయకుడే స్వయంగా వెలిసిన కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిసన్నిధిలో చేసుకొంటే విద్యార్థులకు విద్య, ధనార్థులకు ధనము, పుత్రార్థులకు పుత్రులు, మోక్షాదులకు మోక్షము, వ్యాపారిస్తులకు వ్యాపారం, ఉద్యోగ సమస్య వంటి రెట్టింపు ఫలితములు కల్గును. కాబట్టి యవన్మాది భక్తులుఅందురూ కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధి నందు ఆస్థాన మండపంలో నిర్వహించిన సంకటహరచతుర్థి పురస్కరించుకొని పలువురు భక్తులు సంకట హర గణపతి వ్రతం పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారన్నారు. ఈకార్యక్ర మంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, చిత్తూరుఅడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారన్నారు. అదేవిధంగా ఎఈఓ రవీంద్ర బాబు, ప్రసాద్,హరిమాధవరెడ్డి, సూపరింటెండెంట్లు వాసు, కోదండ పాణిలతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారని ఆలయ ఈవో పెంచల కిషోర్, తెలిపారు.

# 10న మండల సర్వసభ్య సమావేశం

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 10న ఉదయం 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రెడ్డెప్ప ఆధ్వర్యంలో జరుగునని ఎంపీడీఓ ఆనంద్ బాబు తెలిపారు. ఈ సమావేశంనకు మండలంలోని సర్పంచ్‌లు,



ఎంపీటీసీలు, జడ్పీటీసీ తప్పక హాజరు కావాలని, అదేవిధంగా మండలంలోని అన్నిశాఖల అధికారులు తమ శాఖలలో అమలావుతున్న ప్రభుత్వ పథకాల ప్రగతి నివేదికలు, ప్రత్తిపాదనలు సంబంధించి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

# తాత్కాల్ ఫీజు గడువు 12 వరకు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:**

ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల కు సంబంధించి పరీక్ష ఫీజు చెల్లింపు షెడ్యూల్ లో స్వల్ప మార్పు జరిగినట్టు డీఈఓ కెవిఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాల్ పథకం కింద ఎస్ఎస్సి పూర్తి విద్య పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, సప్లమెంటరీ అభ్యర్థులు వెయ్యి రూపాయలు అపరాధ రుచుముతో ఈనెల 12వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని పాఠశాల అధ్యాపకులకు సమాచారం అందించినట్లు పేర్కొ న్నారు. నిర్దేశించిన తాత్కాల్ గడువు ను ఎట్టి పరిస్థితుల్లో పొడిగించ బోమని స్పష్టం చేశారు. విద్యార్థు లు, తల్లిదండ్రులు ఈ విష యాన్ని గమనించి ఇప్పటివరకు ఫీజు చెల్లించని యడల సంబంధిత పాఠశాల యాజమాన్యాలను సంప్ర దించాలని తెలియజేశారు.

# అధికారుల ఒత్తిడి వల్లే బదిలీ అయ్యాను

### ఉద్యోగ నియమావాళి బాలేదనే పలుమార్లు ఫిర్యాదు చేశారు
### ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై విరుచుకుపడడం ఆవేదనగా ఉంది
### శాటిస్ఫై అని రాయాలంటే లక్ష రూపాయలు డిమాండ్ చేశారు
### నీ దిక్కున్న చోట చెప్పుకో అంటూ బెదిరింరించారు
### సిఆర్ఎంటి ఉద్యోగి చింతల మదన్ మోహన్

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండల విద్యాశాఖ అధికారుల ఒత్తిడి వల్లే ఓ కాంట్రాక్టు ఉద్యోగి బదిలీ ఐన ఘటన మండల విద్యాశాఖలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని అక్కగారిపేట గ్రామానికి చెందిన చింతల మదన్ మదన్ గత కొన్ని సంవత్సరాల నుండి మండల విద్యాశాఖ కార్యాలయంలో సిఆర్‌పిగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో విధులు చేపట్టి నుండి ఇప్పటి వరకు ఎలాం టి ఒడిదుడుకులు లేకుండా తన బాధ్యతలు చక్కగా నిర్వహించారు. ఇలా ఉండగా నూత నంగా మండల విద్యాశాఖ అధికారిగా విధులు చేపట్టిన కస్తూరయ్యతో ఎంఈఓ-2గా విధులు నిర్వహిస్తున్న మించల శంకరయ్య చేతులు కలిపి విద్యాశాఖలో ఇరువురు చేతివాటం ప్రదర్శిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. భాధితుడు తెలిపిన వివరాలు మేరకు విద్యాశాఖ కార్యాలయంలో సీఆర్ఎంటీగా పనిచేస్తున్న చింతలమదన్ మోహన్‌పై జిల్లా విద్యాశాఖ అధికారులు గతంలో మెమో జారీ చేశారు. ఈవిషయంపై పూర్వ పుమండల విద్యాశాఖ అధికారి - 1 బి.వెంకటేశ్వర్లు పని చేయడంలో సిఆర్ఎంటి మదన్మోహన్ అలసత్వం లేదని రాతపూర్వకంగా జిల్లా అధికారులకు తెలియ జేశారు. అయితే తదనంతరం వచ్చిన ఎంఈఓ 1 కస్తూరయ్య



ఇదివరకే ఉన్న ఎంఈఓ-2 శంకరయ్యలు నాపై వచ్చిన ఆరోప ణలను రుజువు చేయలేదని మళ్లీ మళ్లీ ప్రవర్తన నియమావళి, ఉద్యోగ నియమావళి సరిగాలేదని పదేపదే నన్ను బాధించడం, హింసించడం జరిగింది. ఈ విషయాన్ని వదిలే ప్రసక్తి లేదని నీపై పైఅధికారులుకు మళ్లీ మళ్లీ ఫిర్యాదు చేస్తామని మౌఖికం గా కూడా ఫ్లెమింగో ఫెస్టివల్ కాలంలో జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా డ్యూటీ సర్టిఫికేట్ లో ప్రవర్తన బాగాలేదని రాశి పంపడం జరిగింది. జీతం రాని పరిస్థితుల్లో నువ్వు ఎక్కడ పని చేయలేవని, కావున జీతాన్ని నిలవాలని ప్రధాన ఉద్దేశంతో నాట్ సాటిస్ఫాక్షన్ అని సర్టిఫికేట్ పై రాసి పంపారు. ఈ విషయాన్ని ఇలాగే కొనసాగిస్తామని లేదంటే లీవ్‌పెట్టి వెళ్లిపోవాలని, అట్లు కానిచో లక్ష రూపాయలు లంచం ఇవ్వా లని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి డబ్బులు ఇవ్వనందన రాబోయే నెలలో కూడా ఇదేవిధంగా సర్టిఫికెట్ పంపిస్తామని హెచ్చరిం చారు. బాధితుడుగా నాకు జరిగిన అన్యాయా న్ని ఖండించవలసిందిగా మీడియా ముఖంగా తెలపడమైనది. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం లాగా, ఔట్సోర్సింగ్/ కాంట్రాక్ట్ చిరుద్యోగుల పట్ల విరుచుకు పడ్డారని తెలిపారు. చేసేదిఏమీలేక జిల్లా విద్యాశాఖ అధికారులు వేరొక ప్రాంతంలో ఖాళీ ఏర్పడినందున ఆ ప్రాంతానికి బదిలీ అయ్యానని సదరు బాధిత ఉద్యోగి తెలిపారు. అంతేకాకుండా చాలా అంశాలపై ఎంఆర్సి నిధులు, టీచర్ల లీవులు తదితర అంశాల పట్ల కూడా ఎంఈవోలు ఆఫీస్ సిబ్బంది చేతివాటం ప్రదర్శించడం గమనార్హం. ఈ విషయంపై ఎంఈఓ-1, ఎంఈఓ-2లపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మీడియా ముఖంగా తెలిపారు.



# తిరుమలకు చేరుకున్న నూతన ఈఓ ముద్దాడ రవిచంద్ర

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల ఈవోగా రాష్ట్ర ప్రభుత్వం ముద్దాడ రవిచంద్రను నియమించింది. ఈ మేరకు ఆయన గురువారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. తిరుమల లోని గాయత్రి అతిథి గృహం వద్ద టిటిడి ఇన్చార్జి ఈవో వెంకయ్య చౌదరి, తిరుపతి జెఈఓ వీరబ్రహ్మం,సీవీఎసో మురళీకృష్ణ, సిపిఆర్వో రవిలు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కాగా ఆయన శుక్రవారం ఉదయం 10.8 గంటలకు శ్రీవారి ఆలయంలో ఇంచార్జ్ ఈవో నుంచి బాధ్యతలు తీసుకొని కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకోనున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఆరు ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### ఎర్రచందనం దుంగలు కల కారు సీజ్
### ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి-పిచ్చాటూరు మార్గంలో కారులో ఎర్రచందనం దుంగలు తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు, రవాణాకు ఉపయోగించిన కారును టాస్క్ ఫోర్సు పోలీసులు సీజ్ చేశారు. వీరినుంచి ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్‌హెడ్ ఎల్.సుబ్బరాయుడు కార్యా చరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో ఎఎస్పీ జె.కులశేఖర్ పర్యవేక్షణలో, ఢీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయిగిరిధర్‌కు చెందిన ఏఆర్ఎస్ఐ ఈశ్వర్ రెడ్డి టీమ్, ఎఫ్ఆర్ఓ పి.సుభాష్‌లు కేవీబీపురం మండలం వద్దకు చేరుకున్నారు. అక్కడ స్థానిక ఎఫ్బీఓ ఎం.సురేష్ కుమార్‌తో కలసి మారప్పరెడ్డి కండ్రిగ చెక్ పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. గురువారం ఉదయం అటువైపు వేగంగా వచ్చిన ఒక కారు, టాస్క్ ఫోర్సు




పోలీసులను చూసి, కొద్ది దూరం ముందుగా ఆపేశారు. అందులో నుంచి ఇద్దరు వ్యక్తులు దిగి పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. కారులో చూడగా అందులో ఆరు ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని అరెస్టు చేసి విచారించగా, తిరుపతి జిల్లాకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వారిని కారుతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించారు. వీరిని డీఎస్పీ వీ.శ్రీనివాస రెడ్డి, ఎసిఎఫ్ జె.శ్రీనివాస్ విచారించారు. సీఐ ఖాదర్ బాషా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ

**:వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం కోసం అభ్యర్ధన..**



**కోట, మేజర్ న్యూస్:** మండలంలోని కొత్తపట్నం పంచాయతీ పెద్దగోవిందపల్లి గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళ అయిన ఆర్.సుప్రియ గత ఏడాది అక్టోబర్ 6 వ తేదీన పొదుపు రుణం కోసం బ్యాంకు కి గోవిందపల్లి నుంచి ఆటో లో వెళ్తూ ఉత్తమ నెల్లూరు గ్రామం వద్ద కోట నుంచి ఎదురుగా వచ్చిన మరో ఆటో ఢీకొనడంతో,ప్రయాణం చేస్తున్న ఆటో బోల్తా కొట్టింది, ఈ ప్రమాదం లో,ఎడమ చేయి మరియు ఎడమ కాలికి తీవ్ర గాయాలు అయ్యాయి,ప్రమాదం జరిగిన రెండు ఆటోలు కోట దాదారాయిగుంట ఆటో స్టాండ్ కి చెందినవి,వెంటనే నెల్లూరు నారాయణ హాస్పిటల్ కి వెళ్లి,వైద్యం చేయిచుకున్నారు, 3 ఆపరేషన్ లు చేసి, 22 రోజుల తర్వాత అక్టోబర్ 28వ తేదీ 2025 నారాయణ హాస్పిటల్ వైద్యులు ఎడమ కాలిలో రక్తం గడ్డ కట్టింది, (ఐయి అనే వ్యాధి), ఇక్కడ వైద్యం లేదు, చెన్నై కి వెళ్ళమని చెప్పారు, అదే రోజు మెరుగైన వైద్యం కోసం చెన్నై లోని విజయ హాస్పిటల్ కి వెళ్లారు, అక్కడ వైద్యులు పూర్తి వైద్యం కోసం సుమారుగా 10 లక్షల పైగా ఖర్చు అవుతుంది అని చెప్పారు. దయగల దాతలు ఆదుకోవాలని ఆ కుటుంబం కోరుతుంది. సహాయం చేయువారు ఫోన్ పే నెంబర్ :8790453570, అకౌంట్ నెంబర్ :స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా AC:20490935354 IFSC code:SBIN0002811 కు పంపాలని వారు కోరుతున్నారు.

## ఉపాధి హామీ చట్టం పాత పద్ధతుల్లోనే కొనసాగించాలి



**గూడూరు, మేజర్న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) పాత పద్ధతుల్లోనే కొనసాగించాలని సిపిఎం పార్టీ డిమాండ్ సింది. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా గూడూరులో గురువారం రోజు పాత బస్టాండ్ టవర్ క్లాక్ సెంటర్ నుండి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి ఉపాధిని దెబ్బ కొట్టే కొత్త చట్టాన్ని వ్యతిరేకించండి పని హక్కును కాపాడుకుందాం, అంటూ వినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ గా బయలుదేరి తహసిల్దార్ కార్యాలయము ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. "వి.బి.జీ.రాశీ.జీ.స్కీం" కొత్త చట్టం రాష్ట్రానికి భారం కార్పొరేట్లకు లాభం చేకూరుస్తుందని, కొత్తగా తెచ్చిన ఈ చట్టాన్ని వెంటనే రద్దుచేసి పాత చట్టం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెను వ్యవసాయ, కార్మిక, రైతు, మహిళా సంఘాలు ఇతర ప్రధాన సంఘాలన్నీ ఏకమై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు సి.పి.ఎం పార్టీ సీనియర్ నాయకులు టి.వెంకటరామి రెడ్డి, బి.వి రమణయ్య, అడపాల ప్రసాద్, గండికోట మధు, ఎంబేటి చంద్రయ్య, ధారా కోటేశ్వరరావు, వి.భాస్కర్ రెడ్డి, పుట్టా శంకరయ్య, బి.నారాయణ, ఎన్. వెంకటరమణ, భూలోక మురళి, జి.మణి, నరసింహులు, డి. మహేంద్ర, బి.చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిల పర్యటనను విజయవంతం చేయాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ గంగాధర నెల్లూరులో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల తలపెట్టిన పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డి రమేష్ కోరారు. బడుగు బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ వర్గాలకు జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ను బిజెపి ప్రభుత్వం అంచలంచలుగా తీసివేసే కుట్రను ఎదుర్కోవడానికి వైఎస్ షర్మిల గంగాధర నెల్లూరుకు రానున్నట్లు ఆయన తెలిపారు. వైయస్ షర్మిలమ్మ తలపెట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను దిగ్విజయం చేయాలని కోరారు. వైయస్ షర్మిల తలపెట్టిన పోరాటానికి మద్దతుగా రైతు కూలీలు, అన్ని వర్గాల ప్రజలు, కార్యకర్తలు తరలిరావాలని తెలిపారు.

## అంగరంగ వైభవంగా చైర్మెన్ దబ్బల జన్మదిన వేడుకలు

**సూళ్లూరుపేట, మేజర్న్యూస్:** సూళ్లూరుపేట పట్టణంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వైయస్ కుటుంబంతో దగ్గర సంబందాలు కలిగిన దివంగత నేత దబ్బల రాజారెడ్డి కుమారుడు , జననేత యువ నాయకుడు సూళ్లూరుపేట పురపాలక సంఘం ఛైర్మెన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి , జన్మదిన వేడుకులను ఆయన మేనమామ కళత్తూరు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం దబ్బల నివాసంలో అభిమానులు, పార్టీ నాయకుల మధ్య అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా వేద పండితుల చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జన్మదిన కేక్ ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా కుటుంబం మీద ఉన్న ప్రేమతో నన్ను ఆశిర్వదించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## వ్యవస్థాపకత లక్ష్యంగా ఉన్నత విద్య కొనసాగాలి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఉన్నత విద్య పూర్తిగా డిగ్రీతో కేంద్రీకృతం కాకుండా ఉపాధి, వ్యవస్థాపకత లక్ష్యంగా అనుసంధానించబడాలని యూజీసీ జాయింట్ సెక్రటెరీ డాక్టర్ అవిచల్ రాజ్ కపూర్ అన్నారు. ఎస్వీయూలోని సెనేట్ హాల్లో ఎన్ఈపి-2020తో దేశంలో ఉన్నత విద్య మారుతున్న దృశ్యం అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం-2020 దేశంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. 2023లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో డిజిటల్ పరివర్తన, పరిశ్రమ సహకారం, జీవితాంతం అభ్యసించడం వంటి చర్యలతో భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న



విద్యా వ్యవస్థల అవసరాన్ని ప్రపంచ మేధావులు, నాయకులు గుర్తించిన విషయాన్ని గుర్తు చేశారు. సమగ్ర డిజిటల్ వ్యూహాలను విశ్వ విద్యాలయాలను అవలంబించాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రధానంగా అప్రెంటిస్ షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్, రికగ్నిషన్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్, ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ పథకాలు రూపొందించబడ్డాయని చెప్పారు. వంటి కార్యక్రమాలు రూపొందించబడ్డాయని ఆయన వివరించారు. అనంతరం వీసీ టాటా నర్సింగరావు మాట్లాడుతూ ఎస్వీయూలో ఎన్ఐపీ అమలు స్థితి గురించి, విద్య, డిజిటల్ అభ్యాసం, పాఠ్యాంశాల పునర్నిర్మాణం, పరిశోధన ప్రమోషన్, పరిశ్రమల అనుసంధానం వంటి జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా విశ్వవిద్యాలయం సంస్కరణలను ప్రారంభించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, పలు కళాశాలల నుంచి ప్రిన్సిపాళ్లు, డీన్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## టీడీపి పట్టణ అధ్యక్షుడిగా షేక్ రఫీ : శుభాకాంక్షలు తెలిపిన తేదేపా నేతలు



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్.షేక్ రఫీకి స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం నాయుడుపేటలోని ఆయన నివాసంలో పలు వురు సీనియర్ నాయకులు షేక్ రఫీని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. టీడీపి నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జువ్వలపాలెం సర్పంచి తొప్పాని వెంకటరమణయ్య షేక్ రఫీకి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధిలో ఆయన చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, ఆలయ కమిటీ సభ్యులు వినుకొండ ధనంజయ, నిత్య కృష్ణారెడ్డి తదితరులు కూడా రఫీని కలిసి అభినందనలు తెలిపారు.పార్టీ బలోపేతమే లక్ష్యంఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూపట్టణ అధ్యక్షుడిగా నియమితులైన షేక్ రఫీ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని, ఆయన రాజకీయంగా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని సందడి చేశారు.

## ఉద్యోగుల బకాయిలపై బడ్జెట్లో నిధులు కేటాయించాలి

**– ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి.శివయ్య డిమాండ్**



**ఐరాల, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి .శివయ్య తెలుపారు. ఈమేరకు రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల,ఆర్థిక ప్రయోజనాలు సుమారు 35 వేల కోట్లకు చేరుకున్న నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్లో నిర్దిష్టమైన కేటాయింపులు చేపట్టాలని లేనిపక్షంలో ప్రత్యాయంగా పరిష్కారం చూపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి. శివయ్య డిమాండ్ చేస్తూ వినతిపత్రంలో డిమాండ్ చేసినట్లు చెప్పారు. ఓవైపు చట్టబద్ధమైన ఆర్థిక ప్రయోజనాలతో పాటు వేతన సవరణ, 4 విడతల డి ఏ చెల్లింపు,సరెండర్ లీవులు చెల్లింపులు జరపాలని వినతి పత్రం లో కోరినట్లు వారు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా తరపున జిల్లాలో ఉన్నటువంటి శాసనసభ్యులకు వినిత పత్రాలు అందజేశామని అన్నారు ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు, విశ్రాంతి న్యాయమూర్తితో పిఆర్సి కమిషన్ ఏర్పాటు, మధ్యంతర భృతి, డి ఎ తదితర అంశాలను 2026 -2027 సంవత్సరం బడ్జెట్లో పొందుపరచాలని కోరుతున్నాము ని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు సీపీఎస్ జిపిఎస్ విధానాలను సమీక్షించి ఏడాదిలోపు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చి ఉన్నారని గుర్తు చేసినట్లు తెలియ జేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వేలకోట్లు ప్రభుత్వం చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నందున ప్రత్యామయ పరిష్కారంగా మార్గంగా "బాకీ కి భూమి" అనే ప్రతిపాదనను ప్రభుత్వానికి సమర్పించుతున్నాము వేతన సవరణ కమిషన్ను వెంటనే నియమించాలని వినతి పత్రంలో పొందు పరిచి ప్రభుత్వాన్ని కోరుతున్నాము ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి.శివయ్య తెలిపారు.

## భిక్షగాళ్ళకు ప్లేట్లు, ఉచితంగా బోజనం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని పిండిపాలెం గ్రామానికి చెందిన డమాయి చెంగయ్య, వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు డమాయి సుబ్రమణ్యం , గురువారం సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న శ్రీ చెం గాళ్ళమ్మ ఆలయం వద్ద ఉన్న బిక్షగాళ్ళకు ప్లేట్లు మరియు బోజనం అందించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట మండలం ‘ రూరల్ ఎస్సి సిల్ అధ్యక్షులు బుజ్జి, చంద్ర, వెంకటేశ్వర్లు, మునిరాజ, తదితరులు పాల్గొన్నారు.









# తెలుగు భాషా సేవకే జీవితాలు అంకితం

## భాషా సేవారత్నాలు పి. తులసినాథం నాయుడు పుష్ప దంపతులు

**పలమనేరు మేజర్ న్యూస్** తెలుగు భాషా సేవకే తమ జీవితాలను వెచ్చిస్తున్న భాషా సేవారత్నాలు పి. తులసినాథం నాయుడు,పుష్ప దంపతులు. వారు అధ్యక్ష కార్యదర్శులుగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితిని 2012లో స్థాపించిన నాటి నుంచి నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలుగు భాష సేవలో తరిస్తున్నారు. కళామందిరం ఈ కార్యక్రమాల నిర్వహణకు 2022లో 30 లక్షలకు పైగా విలువ చేసే తమ సొంత స్థలంలో 20 లక్షల రూపాయలు వెచ్చించి తెలుగు భాషకు ఒక మందిరాన్ని ఎక్కడా లేని విధంగా నిర్మించారు. ఈ మందిర నిర్మాణం జరిగిన నాటి నుండి సంవత్సరానికి 80 కార్యక్రమాలు తగ్గకుండా తమ సొంత నిధులతో నిర్వహిస్తూ ఎవరూ చేయని విధంగా తెలుగు భాషా సేవ చేస్తున్నారు.

**రెండు లక్షలకు పైగా పుస్తకాల పంపిణీ**

ఇప్పటివరకు రెండు రాష్ట్రాల పరిధిలో రెండు లక్షల 20 వేల పుస్తకాలను విద్యార్థులకు పంచిపెట్టిన ఘనత వీరికి చెందుతుంది. పెద్ద బాలశిక్ష పుస్తకాలను మాత్రం పదివేల వరకు పంచిపెట్టారు. అలాగే ఇతర బాల సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలను 50 వేల పుస్తకాలపైగా వివిధ సందర్భాలలో పిల్లలకు పంచిపెట్టారు. తాము సొంతంగా కూర్పు చేసిన నీతి పద్యాలు పుస్తకాలను ఇప్పటివరకు ఒక లక్ష 50 వేల పుస్తకాలను ముద్రించి రెండు రాష్ట్రాల పరిధిలో విద్యార్థులకు పంచిపెట్టారు.

**విద్యార్థులకు నిరంతరం భాషా పోటీలు**

విద్యార్థులలో తెలుగు భాష పట్ల మమకారాన్ని పెంచే విధంగా నిరంతరం భాషా పోటీలు అనగా వ్యాసరచన, వక్తృత్వ, పద్య పోటీలు నిర్వహిస్తూ వేలాదిమంది విద్యార్థు లకు బహుమతులను అందిస్తున్నారు. 100కు పైగా పద్యాలు చెప్పగలిగిన పిల్లలకు బహుమతులతో పాటు నగదు బహుమతులు కూడా అందించి ప్రోత్సహిస్తున్నారు. దీనితో వందకు పైగా పద్యాలు చెప్పగలిగిన పిల్లలు వందలాదిమంది తయారు అయ్యారు.

**సాహితీ సదస్సులు**

కళామందిరంలో నెలకు కనీసం రెండు సార్లు అయినా సాహితీ సదస్సులను నిర్వహిస్తూ కవులను, రచయితలను ప్రోత్సహిస్తూ, వందలాది మందిని సత్కరిస్తూ సాహితీ క్షేత్రంగా పలమనేరును తీర్చిదిద్దుతున్నారు.

**జయంతులు,వర్ధంతుల నిర్వహణ**

ప్రముఖ కవులు, రచయితలు, సాహితీవేత్తల జయంతులను వర్ధంతులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ నేటి తరానికి వారి సాహిత్య కృషిని తెలియజేస్తున్నారు.

**బాలోత్సవాల నిర్వహణ**

మిత్రులతో కలిసి పలమనేరు బాలోత్సవం పేరిట వేలాదిమంది విద్యార్థులతో బాలోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో తెలుగు భాషకు సంబంధించిన అనేక అంశాలతో పాటు, ఇతర అంశాలపై కూడా పోటీలు నిర్వహించి వందలాదిమంది పిల్లలకు బహుమతులను అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. బాలోత్సవాలలో పాల్గొనే పిల్లల సంఖ్య క్రమంగా పెరుగుతుండడంతో రేపటి సంవత్సరం నుండి రెండు రోజులపాటు ఈ ఉత్సవాలను నిర్వహించాలని భావిస్తున్నారు.

**నాట్యోత్సవాల నిర్వహణ**

లలిత కళలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో తమ సొంత ఆధ్వర్యంలో పలమనేరు నాట్యోత్సవం పేరుతో కార్యక్ర మాలను నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో వందలాదిమంది పిల్లలు శాస్త్రీయ నృత్యాలను ప్రదర్శించి అబ్బురపరుస్తున్నారు. వీరందరికీ బహుమతులను అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు.

**సంగీత కచేరీలు**

త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు నిర్వహించడం, అలాగే ప్రముఖ సంగీత విద్వాంసులచే సంగీత కచేరీలు నిర్వహించడం, వారందరినీ సత్కరించటం నిరాటంకంగా కొనసాగిస్తున్నారు.

**వేసవి తరగతుల నిర్వహణ**

నేటి విద్యార్థులలో తెలుగు భాష పట్ల అభిరుచిని కలిగించి, భాషలోని మాధుర్యాన్ని వారికి అందించే విధంగా వేసవి సెలవులలో ఉచిత వేసవి శిక్షణ తరగతులను నిర్వహించి అనేకమంది విద్యార్థులకు తెలుగు భాషను నేర్పిస్తున్నారు. తెలుగు భాషతో పాటుగా నైతిక విలువలను కూడా నేర్పిస్తూ వారందరికీ ఉచితంగా పుస్తకాలను అందిస్తున్నారు.

**పుస్తకావిష్కరణలు**

రచయితలు, కవులు ముద్రించిన పుస్తకాలను ఆవిష్కరించడానికి ఉచితంగా వేదికను అందిస్తూ, పుస్తకాలు ఆవిష్కరించిన కవులు, రచయితలను సత్కరిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారు.

**అవధానాల ఏర్పాటు**

తెలుగు భాషకే సొంతమైన అవధాన ప్రక్రియను నేటి తరానికి తెలియ చెప్పాలన్న సంకల్పంతో అప్పుడప్పుడు అవధానాలను ఏర్పాటు చేస్తున్నారు.

**స్మారక పురస్కారాల ప్రదానాలు**

తులసినాథం నాయుడు తల్లిదండ్రులైన పైనేని మునెమ్మ పేరిట, చిన్న బుచ్చినాయుడు పేరిట స్మారక పురస్కారాలను ఏర్పాటు చేసి సాహిత్య సేవ చేస్తున్న వారికి ప్రతి ఏటా ప్రదానం చేస్తున్నారు. ఒక్కో పురస్కారానికి 5 వేల రూపాయల నగదును కూడా అందిస్తూ సాహితీవేత్తలను ప్రోత్సహిస్తున్నారు. ఇలా నిరంతరం తెలుగు భాషా సేవలో కొనసాగుతున్న కళామందిరాన్ని భువన విజయంతో పలువురు పోలుస్తున్నారు. వీరి బాటలో మరింతమంది పయనించి తెలుగు భాషను అమృత భాషగా తీర్చిదిద్దటానికి కృషి చేయాలని కోరుకుందాం. అన్నారు.

# మహాశివరాత్రి పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతి మేజర్ న్యూస్ :** రేణిగుంట మండలం వెదర్లచెరువు గ్రామంలో వెలసిన ఓంకార జ్యోతిర్లింగేశ్వర స్వామి ఆలయ మహాశివరాత్రి పోస్టర్లను రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. సుబ్బరామయ్య స్వామివారికి పుష్పాలు పండ్లు సమర్పించి మహాశివరాత్రి ఉత్సవాలు ఈనెల 15వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయాన్ని నూతన రంగులతో సుందరంగా ముస్తాబ్ చేసి విద్యుత్ దీపాలంకరణ ఏర్పాట్లలో సిబ్బంది నిమగ్నమయ్యారు. శివరాత్రి రోజున తెల్లవారుజాము నుండి రాత్రి వరకు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు రుద్రాభిషేకలు అర్చనలు నిర్వహించినట్లు తెలిపారు మరుసటి రోజు గంగ గౌరీ సమేత పరుచు రామేశ్వర స్వామి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేస్తున్నారు నిత్య అన్నదానం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లు కృష్ణయ్య స్వామి చంద్రశేఖర స్వామి టిడిపి నేత సురేందర్ రాజు జనసేన పార్టీ నేత వేణుగోపాల్ మనీ రాయల్ ప్రభాకర్ నాయుడు, సుబ్రమణ్యం రెడ్డి అన్నా రెడ్డి రాజశేఖర్ రెడ్డి తాంబూల హరినాథ్ రెడ్డప్ప గ్రామస్తులు పాల్గొన్నారు.



# సూళ్లూరుపేట హాస్పిటల్ అభివృద్ధిపై సమీక్షలో పాల్గొన్న కమిటీ చైర్మెన్ ఎమ్మెల్యే




**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధిపై ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ ఆధ్వర్యంలో గురువారం కమిటీ మెంబర్‌లు, హాస్పిటల్స్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే విజయశ్రీ ఆసుపత్రి స్థితి గతులను గూర్చి . హాస్పిటల్ లో వసతులు, హాస్పిటల్ కి వచ్చే పేషెంట్లకు అందించాల్సిన సహాయ సహకారా లను, హాస్పటల్ సిబ్బంది పనితీరు, హాస్పిటల్ అభివృద్ధికి కావలసిన కార్యాచరణ మొదలగు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ అసుపత్రి అభి వద్ధికి డాక్టర్లు, నర్సులు సహాసరించాలని ఆసుపత్రిలో లేని సదుపాయాలను గూర్చి నా దృష్టికి తీసుకు వస్తే నెను మీకు కావలసిన నిధులను సమకూర్చి రోగులకు కావలసిన సదుపాయలను ఏర్పాటు చేయగలనని తెలిపారు. మీరు నాకు ఎప్పుడైనా పోన్ చేసి ఆసు పతికి సంబందించి మాట్లాడ వచ్చు అన్నారు. ఆసుపతికి వచ్చిన రోగులకు సహకరించి వారితో స్నేహ బావంతో మాట్లాడి వాళ్లకు కావలసిన మందులు తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి తెలియ జేయాలని కోరారు. ఆసుపత్రికి కావలసిన సామాగ్రి లేదని ఆ విషయం నాకు తెలుసు కాని నేను ఎమ్మెల్యేగా వచ్చి రెండు సంవత్సరాలు కావస్తుంది. గతం, గతహ ,, ఇప్పటికైనా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఆసుపత్రికి కావలసిన పరికరాలను సమకూర్చే అవకాశం కల్పించేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిన్నెయ్య, ఏఎంసీ చైర్మన్, తెదేపా టౌన్ అధ్యక్షులు ఆకుతోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం టీడీపీ నాయకులకు సి.ఎం గ్రేడింగ్



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పర్యటనలో పార్టీ శ్రేణులతో సమావేశమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ నేతలకు గ్రేడింగ్ ఇచ్చారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని.. తన ముందు తెల్ల చొక్కాలు వేసుకుని కలరింగ్ ఇచ్చిన మాత్రాన కుదరదంటూ చురకలు పెట్టారు.కుప్పం నియోజకవర్గంలో 4 మండలాలతో పాటు మున్సిపాలిటీ అధ్యక్షుల్లో కుప్పం రూరల్ పార్టీ అధ్యక్షులు రాజ్ గోపాల్, , శాంతిపురం మండల పార్టీ అధ్యక్షులు ఉదయ్ కుమార్ లకు ఏ గ్రేడింగ్ సాధించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీరిని అభినందించారు.

## తిరుపతి కలెక్టర్‌కు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలుకు ఆహ్వానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల ఆహ్వాన పత్రికను తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ పర్యవేక్ష కులు నాగభూషణం పాల్గొన్నారు.



## కుష్టి వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** కుష్టి వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని యర్రావారి పాలెం మండలంలోని నెరబైలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సుమంత్ తెలిపారు. నెరబైలు, చింతగుంట గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ కుష్ఠువ్యాధి అనేది మైకోబ్యాక్టీరియా లెప్రే బ్యాక్టీరియా వల్ల చర్మం, నరాలు, కళ్ల ను ప్రభావితం చేసే దీర్ఘకాలిక అంటువ్యాధి అని అన్నారు. కానీ మన ప్రజల్లో ఉన్న అపోహలాగా అంటుకునే వ్యాధి కాదని తెలిపారు. ప్రాథమిక దశ లో గుర్తిస్తే ఎలాంటి వైకల్యం రాదని అన్నారు. కుష్టి వ్యాధి అంటువ్యాధి కాదు, తాకడం వల్ల రాదని తెలిపారు. ప్రాథమిక దశలో గుర్తించి తగిన చికిత్స సకాలంలో తీసుకుంటే కుష్టి వ్యాధి, క్యాన్సర్ వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ, ఎమ్ ఎల్ హెచ్ పీ లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కర్లగట్ట రైతు సేవ కేంద్రంలో యూరియా పంపిణీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని కర్లగట్ట గ్రామ పంచాయతీ పరిధిలోని రైతుల కోసం గురువారం మూడు వందల యూరియా బస్తాలను తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు కలిసి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి అవసరమైన అన్ని అవసరాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించడానికి రైతుల అవసరాలు తీర్చడానికి ముందు ఉంటారని అందులో భాగంగానే హంద్రీనీవా జలాలను కూడా కుప్పం వర్గానికి తరలించి అన్ని చెరువుల నింపుతున్నారని తెలిపారు. రైతు సేవ కేంద్రంలోని నందు ఉన్న యూరియాను రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు పంపిణీ చేయడం జరిగింది.రైతులు తమ పాసుపుస్తకాలు తీసుకువచ్చి డబ్బులు చెల్లించి యూరియాను తీసుకొని వెళ్లారు.ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సక్రమంగా రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గిరి, చంద్ర, రుద్రప్ప,మురుగేష్ మరియు సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## టాలెంట్ ఫెస్ట్‌కు విశేష స్పందన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీలో రెండు రోజులుగా జరుగుతున్న నేషనల్ సాంస్క్రిట్ స్టూడెంట్స్ ఫెస్ట్-2028కు విశేష స్పందన లభించింది.




వర్సిటీలో రెండవ రోజు దేశంలోని 24 యూనివర్సిటీల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని వారి శాస్త్ర ప్రతిభను చాటుకున్నారు. ఇందులో భాగంగా గురువారం జరిగిన ప్రతిభా పోటీలలో వేదభాష్య భాషణ, వ్యాకరణశాస్త్ర భాషణ, సాహిత్యశాస్త్ర భాషణ, వేదాంత శాస్త్ర భాషణ, జ్యోతిషశాస్త్ర భాషణ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ శాస్త్రాల్లో నిష్ణాతులైన విద్వాంసులు, పండితులు హాజరై విద్యార్థులోని ప్రతిభను పరీక్షించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు శనివారం జరిగే ముగింపు కార్యక్రమంలో అవార్డులు, బహుమతులను అందజేయనున్నారు. ఈ ప్రతిభ సమారోహానికి కోఆర్డినేటర్స్‌గా సాహిత్య విభాగ సహాచార్యులు డాక్టర్ భరత్ భూషణ్ రత్, డాక్టర్ ప్రదీప్ కుమార్ భాగ్, అడిషనల్ కోఆర్డినేటర్గా వ్యాకరణ విభాగ అధ్యాపకులు డాక్టర్ ఉదయన హెగ్డే వ్యవహరించారు.

# రైతుల పొలాల్లో విద్యుత్ తీగల అపహరణ

### మండలంలో రెచ్చిపోతున్న దుండగులు

### బాధిత రైతు పురుషోత్తం పోలీసులకు ఫిర్యాదు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో వ్యవసాయ మోటార్ల కాపర్ వైర్ల దొంగతనాలు వరుసగా జరుగుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుపల్లి, కొత్తవేప కుప్పం, నేత్త కుప్పం తదితర పరిసర ప్రాంతాల్లో దొంగలు బరితెగించి వ్యవసాయ బోర్, బావి మోటార్ల నుంచి కాపర్ వైర్లను అపహరిస్తున్నారు.

**వివరాల్లోకి వెళితే....** నేత్త కుప్పం హరిజనవాడ గ్రామానికి చెందిన పురుషోత్తం అనే రైతుకు చెందిన వ్యవసాయ మోటార్ వైర్లను మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు దొంగిలించారు. నిత్యం కష్టపడి సాగు చేసుకుంటున్న తమపై ఇలాంటి దొంగతనాలు జరగడం వల్ల ఆర్థికంగా భారీ నష్టం వాటిల్లుతోందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. క్షేత్రస్థాయిలో దొంగతనం జరిగిన తీరును పరిశీలిస్తే, దొంగలు పక్కా పథకం ప్రకారం మోటార్లను ధ్వంసం చేసి వైర్లను ఎత్తుకెళ్తున్నట్లు స్పష్టమవుతోంది.ఈ వరుస దొంగతనాలపై విసిగిపోయిన బాధితుడు పురుషోత్తం బుధవారం పోలీసులను ఆశ్రయించారు. తన పొలంలో జరిగిన దొంగతనంపై ఫిర్యాదు చేసి, నిందితులను వెంటనే పట్టుకోవాలని కోరారు. ప్రధాన కూడలిలో పోలీసులు గస్తీ పెంచాలని ఈ మేరకు బాధితులు కోరుకున్నాడు. ఇప్పటికే మండలంలో పలు గ్రామాల్లో వ్యవసాయ బావుల వద్ద వైర్లు దొంగతనాలు తరచూ జరుగుతున్నాయని మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారానికే అదాలత్

### విశ్రాంత జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి

**కుప్పం,మేజర్‌న్యూస్:** కుప్పం రెస్కో పరిధిలో విద్యుత్ వినియోగదారుల పరిష్కారానికే విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు విశ్రాంత జడ్జి, విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్ పర్సన్ శ్రీనివాస ఆంజనేయమూర్తి తెలిపారు. గురువారం కుప్పం రెస్కో కార్యాలయంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 18 మంది వినియోగదారులు బిల్లు రివిజన్, పేరు మార్పు, లైన్‌మార్పు, లైన్ తొలగింపు, సర్వీసు తొలగింపులపై 18 వినతి పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేలా తగు ఆదేశాలను జారీ చేశారు. అనంతరం రేస్కో పాలకవర్గం తరఫున విశ్రాంత జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తిని రెస్కో చైర్మన్ ప్రతాప్ కుమార్, రెస్కో మేనేజింగ్ డైరెక్టర్ సోమశేఖర్, రెస్కో సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సభ్యులు మధుకుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాస బాబు, రెస్కో డైరెక్టర్లు తులసి రామ్, శివ , అమీర్, హారోహర, బసవరాజు, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మఠం శాంతంపల్లి గ్రామంలో బుధవారం మఠం శాంతంపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని రైతులకు మండల తహశీల్దారు ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేశారు. శాంతిపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నూతన పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని,భూమి హక్కులు స్పష్టంగా ఉండటం ద్వారా రైతులకు భద్రత కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నేతలు చంద్ర శేఖర్, రాజేంద్ర, జయపాల్, బాబు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్,వీఆర్వో భానుమూర్తి, రైతులు పాల్గొన్నారు.



## కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్స్‌ను సాధించిన చిన్నారులను అభినందించిన ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ (హెచ్‌సి నెంబర్ .1507)గా విధులు నిర్వహిస్తున్న సత్యవేడు మండలం ఇరుగులం గ్రామానికి చెందిన బందిలి రంగారావు కుమారులు ఆర్. జోగేష్, ఆర్. శశి ప్రీతమ్ 9వ అంతర్జాతీయ కరాటే పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి జిల్లాకు గౌరవం తీసుకువచ్చారు. ఈ పోటీలు జనవరి 30, 31 ఫిబ్రవరి 1 తేదీలలో విశాఖపట్నం లోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు.ఈ పోటీల్లో ఆర్.జోగేష్ అండర్-13 విభాగంలో కట్ట కుమితే విభాగాల లో ప్రథమ స్థానం సాధించి రెండు గోల్డ్ మెడల్స్ గెలుచుకోగా, ఆర్. శశి ప్రీతమ్ అండర్-7 విభాగంలో కట్ట విభాగంలో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్, కుమితే విభాగంలో ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్‌ను అందుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., తన కార్యాలయంలో పిల్లల ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## ద్రావిడ యూనివర్సిటీలో 'మై భారత్ బడ్జెట్ క్వెస్ట్2026'

# పోస్టర్ ఆవిష్కరణ



**కుప్పం, మేజర్ న్యూస్:** దేశ ఆర్థిక వ్యవస్థపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'భారత్ బడ్జెట్ క్వెస్ట్2026' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ద్రావిడ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దొరస్వామి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కిరణ్ కుమార్, ప్రొఫెసర్ డి. శ్రీనివాస్ కుమార్ లు చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య దొరస్వామి నాయుడు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌పై యువతకు స్పష్టమైన అవగాహన కల్పించే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల విశ్లేషణాత్మక ఆలోచనలను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. బడ్జెట్‌లోని ఆర్థిక విధానాలు, అభివృద్ధి ప్రణాళికలను అర్థం చేసుకునేందుకు ఈ క్వెస్ట్ ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం ద్రవిడ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కె కిరణ్ కుమార్ మాట్లాడుతూ, 'భారత్ బడ్జెట్ క్వెస్ట్2026' వంటి కార్యక్రమాలలో విద్యార్థులు భాగస్వాములు అవ్వడం వల్ల వారిలో ఆర్థిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు, జాతీయ అభివృద్ధిపై బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్న ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగానికి చెందిన ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జయలలిత మాట్లాడుతూ, విద్యార్థులు బడ్జెట్‌ను కేవలం చదవడానికే పరిమితం కాకుండా, వారిని సామాజిక–ఆర్థిక ప్రభావాలను విశ్లేషించేలా ఈ లాంటి కార్యక్రమాలలో భాగస్వామ్యులు చేయడం వల్ల విద్యార్థులలో విద్య నైపుణ్యం పెంపొందించే విధంగా దోహదపడుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ శ్యామల మాట్లాడుతూ క్వెస్ట్‌లో పాల్గొనే విధానం, దశలవారీ ప్రక్రియ, మూల్యాంకన విధానం గురించి విద్యార్థులకు వివరించారు. కేంద్ర బడ్జెట్‌ను అకడమిక్ దృష్టితో విశ్లేషించే అవకాశం ఈ క్వెస్ట్ ద్వారా లభిస్తుందని, ఇది విద్యార్థుల జ్ఞానాన్ని మరియు విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందిస్తుందని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ ఈ క్వెస్ట్ ద్వారా విద్యార్థులకు దేశ ఆర్థిక వ్యవస్థపై లోతైన అవగాహన కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ విభాగానికి చెందిన ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. శైలమ్మ, డా. వెంకటస్వామి, డా. సరస్వతీ, డా. హేమలత, డా. మారియప్పన్ లతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డా. పి ఎస్ గణేష్ మూర్తి, పి అర్ ఓ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాంజలి పథకంపై ప్రధానోపాధ్యాయులకు పాఠశాల చైర్ పర్సన్‌లకు

# ఒకరోజు శిక్షణ కార్యక్రమం

**పలమనేరు మేజర్ న్యూస్**



పలమనేరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ( జి హెచ్ ఎస్ బాలురు), పలమనేరు నందు గురువారం పాఠశాలల్లో అమలులో ఉన్న విద్యాంజలి కార్యక్రమంపై అవగాహన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పలమనేరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల హెడ్‌మాస్టర్లు పాఠశాల నిర్వహణ కమిటీ (పీ.ఎం.సీ) చైర్మన్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ ( ఆర్ పి )లుగా జడ్పీహెచ్ఎస్ ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాబ్జు సాహెబ్ ఎంపీపీ ఎస్.కూర్మ యి పాఠశాల ఉపాధ్యాయులు యతీష్ పాల్గొని విద్యాంజలి కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానం, ప్రజల భాగస్వామ్యం ప్రాధాన్యతపై సమగ్రంగా శిక్షణ అందించారు. ఈ సమావేశంలో యం ఈ ఓ పి.లీల రాణి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యాంజలి కార్యక్రమం ద్వారా ప్రజల సహకారం ఎంత ముఖ్యమో వివరించారు. పూర్వ విద్యార్థులు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. యం ఈ ఓ సి.బాలసుందరం మాట్లాడుతూ... తరగతి గదుల మరమ్మతులు, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, డిజిటల్ విద్యా వనరులు, గ్రంథాలయాల అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ( ఎంఈఓ ) లీలారాణి, సీ. బాల సుందరం, మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,సి. ఆర్. ఏం. టి లు వ్యక్తిగతంగా హాజరై కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాంజలి కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేసి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని వారు సూచించారు.



## నేడు శాంతిపురానికి

# నారా భువనేశ్వరి రాక

**కుప్పం,మేజర్ న్యూస్:** శాంతిపురానికి సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం రానున్నారు. బెంగళూరు నుంచి గణేష్ పురం నివాసానికి చేరుకుంటారు. సాయంత్రం గుండి శెట్టిపల్లి సమీపంలో పాల డెయిరీని ప్రారంభించనున్నారు. అనంతరం వి.కోటలో జరిగే ఓ వివాహ వేడుకలో పాల్గొంటారు. రెండు రోజుల పాటు నారా భువనేశ్వరి కడపల్లి నివాసంలోనే ఉంటారని సమాచారం. పర్యటన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.